

12 పేజీలు

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఖమ్మం

బుధవారం | 01 నవంబర్ 2023 | www.navatelangana.com



రూ.3వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన పీఆర్ ఉద్యోగి

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

రూ.3వేల లంచం తీసుకుంటూ ఖమ్మం జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగి బడ్డు హరిత పట్టుబడినట్లు ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపారు. ఖమ్మం జిల్లా పరిషత్ ప్రాంగణంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా కోదాడకు సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీ అయిన హరిత గతంలో ఇక్కడ పనిచేసింది. 2018లోఎంపీ ల్యాడ్స్ కింద నాచేపల్లి గ్రామానికి 72.5 మీటర్ల సీసీ రోడ్డు మంజూరైంది. దీనికి సంబంధించిన నిర్మాణ బాధ్యతలను కాంట్రాక్టర్ కె.మల్లికార్జున్ చేపట్టారు. ఆ రోడ్డు నిర్మాణానికి చెందిన రూ.2.59 లక్షలు ఇటీవల మంజూరయ్యాయి. వీటిని రిలీజ్ చేయడానికి 2% కమీషన్ ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేసింది. కనీసం రూ.5వేలైనా ఇవ్వాలని అడిగింది. చివరకు రూ.3 వేలకు ఒప్పుకుంది.

మిగతా 2 లో...

విజయం ఖాయమనేలా...

ప్రజా ఆశీర్వాద సభ



నేడు జిల్లాకు కేసీఆర్ రాక

- గతంలో కంటే ఈసారి భారీ మెజార్టీతోనే..
- కుట్రలు, కుతంత్రాలు పన్నినా నా గెలుపునెవరు ఆపలేరు
- నియోజకవర్గంలో రూ. 1000కోట్ల అభివృద్ధి
- సత్తుపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య
- వారంటీలేని కాంగ్రెస్ గ్యారంటీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు : ఎమ్మెల్సీ తాతా మధు

నవతెలంగాణ-సత్తుపల్లి

ఈరోజే విజయం ఖాయమనే విధంగా, గులాబీ శ్రేణులను ఉత్సాహ పర్చేలా సుమారు 70వేల మందికి పైగా తరలివచ్చేలా కల్లూరులో బుధవారం జరిగే సత్తుపల్లి నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ జరుగుతుందని సత్తుపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మంగళవారం ఆశీర్వాద సభ జరిగే ప్రాంగణ వద్ద సండ్ర ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. గత మూడుసార్లు గెలిచిన మెజార్టీ కంటే ఈసారి అతి భారీ మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలవబోతున్నట్లు సండ్ర తెలిపారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా నా గెలుపును ఎవరూ ఆపలేరని సండ్ర స్పష్టం చేశారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ఓ దఫా ఇంటింటికి బీఆర్ఎస్ మేనిఫెస్టోలు

మిగతా 3 లో...

ఓటింగ్ శాతం పెంచేందుకు కళాజాత నిర్వహించాలి

- ఓటర్లను ప్రలోభ పెడితే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయండి
- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా

నవతెలంగాణ-పాల్వంచ

ఓటింగ్ శాతం పెంచేందుకు ఓటర్ అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయపు సమావేశం హాల్లో స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై రెవెన్యూ డీఆర్డిఏ విద్యా పంచాయతీ

మిగతా 9 లో...



నవతెలంగాణ 2
ఖమ్మం

భార్యాభర్తల ఐపీ పిటిషన్ దాఖలు

నవతెలంగాణ-ఖమ్మం లీగల్

ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఖమ్మం న్యాయస్థానంలో మంగళవారం ఐపీ పిటిషన్ దాఖలు చేశారు. కేసు వివరాలు విజయవాడకు చెందిన గూదే రాంబాబు - రాధా రాణి దంపతులు ఖమ్మం, హైదరాబాద్ ప్రాంతాలలో నివాసం ఉంటున్నారు. దంపతులిద్దరూ శ్రీ సాయి ఏజెన్సీ, శ్రీ సాయి బాలాజీ ఏజెన్సీ పేరుతో ఎఫ్ఎంసిజి గూడ్స్, కన్స్ట్రక్షన్ బిజినెస్ చేస్తున్నారు. అధిక వడ్డీలకు డబ్బులు తీసుకొచ్చి రెండు తెలుగు రాష్ట్రాల్లో 1300 కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో వ్యాపారాన్ని ప్రారంభించారు. ఇప్పటికే 161 కేంద్రాలను తెరిచారు. ఖమ్మం గాంధీచౌక్ లో మూడు కేంద్రాలను ఏర్పాటు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 127 మంది వద్ద రూపాయలు 61,75,85,289 /- లను అప్పు చేశారు. ఈ వ్యాపారాలలో నష్టం వాటిల్లడంతో ఆర్థికంగా నష్టపోయారు. దీంతో 127 మంది ప్రతివాదులపై ఐపి పిటిషన్ దాఖలు చేశారు. ప్రతి వాదులు నుంచి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని న్యాయస్థానాన్ని కోరారు.

'బీఆర్ఎస్‌తోనే ప్రజల అభివృద్ధి'

నవతెలంగాణ-ఎర్రుపాలెం

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన పలు ప్రజా సంక్షేమ పథకాల తోనే ప్రజల అభివృద్ధి సాధ్యపడుతుందని మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ అన్నారు. ఎర్రుపాలెంలో గల దుకాణాలను సందర్శించి వ్యాపార యజమానులతో మాట్లాడుతూ మధిర నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ శాసన సభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లింగాల కమల్ రాజు విజయాన్ని కాంక్షిస్తూ ఓట్లను అభ్యర్థించారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తు పై ఓటు వే సి కమల్ రాజు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పిటిసి శీలం కవిత, సర్పంచ్ అప్పారావు, ఎంపీటీసీ మస్తాన్ వలి, బాబుషా, చిన్నం రాము,సొసైటీ చైర్మన్ అధ్య క్షులుమదన్మోహన్ రెడ్డి , ముల్పూరి శ్రీనివాసరావు, మధుసూదన్ రెడ్డి,కొండేపాటి సాంబశివరావు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి

నవతెలంగాణ-కామేపల్లి

మండల కేంద్రంలోని రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి భవన్ (కాంగ్రెస్ పార్టీ ఆఫీస్) నందు భారతదేశపు తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళా, భారతరత్న స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం, మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి వారి చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ మండల కాంగ్రెస్ నాయకులు నల్లమోతు లక్ష్మయ్య, కామేపల్లి సర్పంచ్ అజ్మీర అర్జున్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవేండ్ల రామకృష్ణ, కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా లాలు నాయక్, ఉప సర్పంచులు బానోతు బాబు, భూక్యా శ్రీరామ్, నాయకులు కొర్ర రాములు, చామంతులు విశ్వనాథం పాల్గొన్నారు.

వికలాంగునిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-తల్లాడ

మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన మోదుగు వెంకటేశ్వర్లు అనే దివ్యాంగునిపై అవమానించి దాడి చేసిన బొల్లె పోగు రాములు పై చట్టరీత్యా తగిన చర్య తీసుకుని, కఠినంగా శిక్షించాలని దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షుడు మోదుగు కృష్ణ డిమాండ్ చేశారు. మేడి నరేష్ అధ్యక్షతన మంగళవారం మిట్టపల్లి గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ అవమానించి దౌర్జన్యానికి దిగిన బొల్లె పోవు రాములును తక్షణమే అరెస్ట్ చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. వికలాంగుల చట్టం ప్రకారం శిక్షించాలని ఉద్దేశపూర్వకంగా అవమానించడం, హేళన చేయడం చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో అన్నం సీతమ్మ, బూర్గులాలు, జీవన్ రవి, నరసింహ, సత్యనారాయణ, ప్రసాద్, కృష్ణవేణి, నిర్మల, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

రూ.3వేలు లంచం తీసుకుంటూ..

మొదటి పేజీతరువాయి

లంచం ఇచ్చేందుకు ఇష్టపడని మల్లికార్జున్ ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఏసీబీ అధికారులు రైడ్ చేయడంతో హరిత రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిందని ఏసీబీ డీఎస్పీ వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులెవరైనా లంచాల పేరుతో వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధికి తోడ్పడండి



● ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి తుమ్మల

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

నగరంలోని మంగళవారం గాంధీ చౌక్ సుందర్ టాకీస్ రోడ్ లో కొప్పు టవర్స్‌లో తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కోరుతూ గెల్లా కృష్ణవేణి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తాను మంత్రిగా ఉన్నప్పుడు అభివృద్ధికి ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రం బాలగంగాధర్ తిలక్, మాడిశెట్టి మదన్మోహన్, కల్వకుంట్ల గోపాల్, తూములూరి లక్ష్మీనరసింహారావు పాల్గొన్నారు.

రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండీషన్ వర్కర్స్ సమస్యలను పరిష్కారానికి కృషి

ఖమ్మం : రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండీషన్ వర్కర్స్ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో ఖమ్మం నగర రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండీషన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కట్టా సంతోష్, రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండీషన్ వర్కర్స్ నగర అధ్యక్షులు హరిబాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సుఖశాంతులతో ఉండే ఖమ్మాన్ని తీర్చిదిద్దుతా..

కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే సుఖశాంతులతో ఉండే ఖమ్మాన్ని తీర్చిదిద్దుతామని మాజీ మంత్రి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. మంగళవారం ఖమ్మంలోని 52వ డివిజన్ లో సరిత క్లినిక్ సెంటర్, మంగలి కాలనీ సెంటర్లో యువకులు, మహిళలు, స్థానిక డివిజన్ నాయకురాలు వేముల సీతక్క, సంతోష్, గడ్డం వెంకటరామయ్య, సురేష్, నాని, జిలాని ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైనటువంటి అందరూ ఆనందంగా ఉండేటువంటి ఖమ్మాన్ని, కబ్జాలు దందాలు లేని ఖమ్మాన్ని పోలీస్ నిర్బంధం లేని ఖమ్మాన్ని కొన్ని రోజుల్లో మీరు చూస్తారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే సుఖశాంతులతో ఉండే ఖమ్మాన్ని తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ సమావేశంలోమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, పట్టణ అధ్యక్షులు జావిద్, కమర్తపు మురళి, ముస్తఫా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్, శెట్టి రంగారావు, జంగం భాస్కర్, కుమ్మరి ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ సాయి పృథ్వీ రాజు

నవతెలంగాణ-మధిర

మధిర మండల పరిధిలో పీహెచ్‌సీ దెందుకూరు వైద్యులు డా.బి సాయి పృథ్వీ రాజ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరుపున పారా మెడికల్ సిబ్బంది పట్టణంలో గ్రామాల్లో ప్రతి మంగళవారం ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం ఇంటింటికి తిరుగుతూ దోమలు పుట్టకుండా దోమలు కుట్ట కుండా ప్రజలకు తెలియజేస్తూ వారిని పరిసరాల పారిశు ధ్యంపై చైతన్య పరుస్తున్నారు. సీజనల్, వైరల్ ఫీవర్స్ రాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో డా. హేమలత, పి హెచ్ఎన్ పద్మావతి, హెచ్ ఇ ఒ ననప, గోవింద్, హెచ్ ఎస్ సుబ్బలక్ష్మి, హెచ్ ఎస్ లంకా కొండయ్య, హెచ్‌వి కౌసల్యా పాల్గొన్నారు.



పాలేరు ప్రజలకు సేవ చేసే వ్యక్తి ఎమ్మెల్యే కందాళ



● నరసింహుల గూడెంలో ఇంటింటికీ ప్రచారం చేసిన కందాళ దీపిక

● ఎమ్మెల్యే కందాళను గెలిపించండి

నవతెలంగాణ-కూసుమంచి

పాలేరు ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నేటి వరకు పాలేరు ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నాడు.. ప్రజలకు కష్టం వచ్చినా, అర్ధరాత్రి ఫోన్ చేసిన, మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తున్నారని ప్రజలకు సేవ చేసే వ్యక్తిని, మనలో ఒక్కడిగా ఉండే మన ఎమ్మెల్యేగా కందాళ ఉపేందర్ రెడ్డినే మళ్ళీ గెలిపించాలని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కుమార్తె దీపిక ప్రజలను కోరారు. మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న దీపిక మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో బడి, గుడి, విద్యార్థుల ఉన్నత ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం, నిరుద్యోగులకు శిక్షణ తరగతులు ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే చేశారని, నరసింహుల గూడెం గ్రామానికి రూ.40 లక్షల విలువైన సిసి రోడ్లు నిర్మాణం పూర్తి చేశారని, మరొక్క రూ .80 లక్షలు శాంక్షన్ అయి ఉన్నాయి. ప్రతి రోడ్డు వేయించే బాధ్యత మన ఎమ్మెల్యేదే అన్నారు. కారు గుర్తుకు ఓటేసి నరసింహులగూడెంలో అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు.

సీపీఐ(ఎం) కార్యకర్త హత్య కేసులో నిందితుల అరెస్ట్

నవ తెలంగాణ -బోనకల్

మండల పరిధిలోనే గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన సిపిఎం కార్యకర్త ఎర్రబోయిన నాగేశ్వరరావు హత్య కేసులో నిందితులను సోమవారం రాత్రి అరెస్టు చేసి మధిర జడ్జి ముందు హాజరపరిచినట్లు మధిర సిఐ జానోట్ వసంత కుమార్ తెలిపారు. మండల పరిధిలోనే గోవిందాపురం ఎల్ గ్రామంలో ఈ నెల 26న ఉమ్మనేని రమేష్, ఉమ్మనేని బాబు, కొత్తపల్లి వినయ్ మరికొందరు కలిసి నాగేశ్వరరావు పై దాడులకు పాల్పడ్డ సంగతి విధితమే. ఈ దాడితో నాగేశ్వరరావు మృతి చెందారు. బాధితుల ఫిర్యాదు మేరకు ప్రస్తుతం 15 మందిని అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. వీరిలో ఉమ్మనేని రమేష్, ఉమ్మనేని బాబు, ఉమ్మనేని ప్రవీణ్, బండి సతీష్, కళ్యాణపు నాగేశ్వరరావు, కళ్యాణపు వెంకటేశ్వరరావు, ఎనగండ్ల మురళి, కొత్తపల్లి వినయ్, బండి శ్రీను, కాకనబోయిన సుబ్బారావు, మామిళ్ళ నరసింహారావు, చింతలచెరువు లక్ష్మీనారాయణ, మంద తిరుమలి, మంద వెంకటేష్, సాధం కొండలరావు, ఆదూరి మనోజ్ లను అరెస్టు చేసి మధిర జడ్జి ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. జడ్జి వారికి రిమాండ్ విధించినట్లు తెలిపారు. కొత్తపల్లి వినయ్ పరారీలో ఉన్నట్లు సిఐ తెలిపారు. త్వరలోనే అతనిని కూడా అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేస్తామని సిఐ తెలిపారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

నవతెలంగాణ-వేంసూరు

మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మర్లపాడులో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచూరి గంగరాజు, సత్యనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ రాఘవరెడ్డి, సర్పంచ్ ప్రేమలత పాల్గొన్నారు.

200 మందికి బస్సు పాసులు పంపిణీ

నవతెలంగాణ-కల్లూరు

సత్తుపల్లి ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో కల్లూరు లయన్స్ క్లబ్ సహకారంతో మంగళవారం కల్లూరులో నిర్వహించిన దివ్యాంగుల బస్సు పాస్ మేళా విజయవంతమైనది. అర్హులైన దివ్యాంగులందరికీ 50 శాతం రాయితీతో కూడిన బస్సు పాసులను సత్తుపల్లి డిపో వారు కల్లూరు బస్టాండ్ లో 200 మంది దివ్యాంగులకు అందజేశారు. పాసులు అందించడం సంతోషకరంగా ఉందని కల్లూరు క్లబ్ అధ్యక్షులు ధారా సురేష్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ విలేజ్ బస్ ఆఫీసర్ కన్నెర ఆనందరావు, కంచి సామ్సన్, కల్లూరు లైన్స్ క్లబ్ నాయకులు చారు గుండ్ల అచ్యుత్, పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 39వ వర్ధంతి

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరు సీతారాములు ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 39వ వర్ధంతి సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, పోదిల హరినాథ్, పాలేటి నరసింహారావు, పమ్మి అశోక్ పాల్గొన్నారు.

5న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-తల్లాడ

ఈ నెల 5న సత్తుపల్లి నియోజకవర్గస్థాయి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం తల్లాడలో కోట మైసమ్మ గ్రౌండ్ నందు నిర్వహిస్తున్నామని, నివిజయవంతం చేయాలని మండల గౌడ సంఘం అధ్యక్షుడు ఆర్.గోపి గౌడ్ మంగళవారం ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ నెల 30న నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహం పై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. సంఘం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

సీఎం బహిరంగ సభ ప్రాంగణాన్ని పరిశీలించిన సిపి

నవతెలంగాణ-కల్లూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ బుధవారం కల్లూరులో ప్రజా ఆశీర్వాదం సభలో పాల్గొంటున్న సందర్భంగా మంగళవారం సిపి విష్ణు వారియర్ సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. సభ కోసం ఏర్పాటు చేసిన స్టేజి ప్రజల కోసం ఏర్పాటు చేసిన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పోలీసులకు దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తుగానే చర్యలు చేపట్టాలనిఅన్నారు. సభ ప్రశాంతంగా జరిగేందుకు భారీగానే పోలీసులు ఏర్పాటు చేస్తున్నారు. సిపి వెంట ఏసీపీ రామాంజనేయం, సిఐ అనుక్, ఎస్సైలు తదితరులు ఉన్నారు.

విజయం ఖాయమనేలా..

మొదటి పేజీ తరువాయి

పంచకుంటూ లక్ష కుటుంబాలను కలవడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో పట్ల ప్రజల నుంచి ఆదరణ లభిస్తోందన్నారు. ప్రజల్లో ఆత్మ విశ్వాసం కలిగించేలా మేనిఫెస్టోలో అంశాలు ఉన్నాయన్నారు. కేసీఆర్ బీమాకు ప్రజల్లో విశేష స్పందన వస్తోందన్నారు. ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించడం లేదన్నారు. ఆచరణ సాధ్యంకాని హామీలతో కాంగ్రెస్ మేనిఫెస్టో ఉందన్నారు. అదే కేసీఆర్ మేనిఫెస్టో అంటే ప్రస్తుతం ఆచరణలో ఉన్న పథకాలే అని వాటిని పెంచుతూ తీసుకురావడం పట్ల ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ప్రజల్లో ఉంటే నాయకుడెవరు, ప్రజలకు సేవచేసే నాయకుడెవరనే విషయం నియోజకవర్గ ప్రజలకు తెలుసని సండ్ర అన్నారు. రోడ్లులేని గ్రామాలు నియోజకవర్గంలో ఎక్కడా ఉండవన్నారు. దళితబంధు అనేది మిగతా చోట్ల మాదిరిగా కాకుండా దళితబంధు ప్రకటనతో పాటు ప్రభుత్వం జీవో జారీ చేయడం జరిగిందన్నారు. 27,500 మందిని దళితబంధుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. రూ. 300కోట్లు విడుదల చేస్తే సరిపోతుందన్నారు. దళితబంధు, రైతుబంధును ఆపమని కాంగ్రెస్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం దుర్మార్గమన్నారు. దీనిని బట్టి చూస్తే కాంగ్రెస్ నైజం అర్థం చేసుకోవచ్చన్నారు. 15 యేండ్లుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల్లో ఒకడిగా, ప్రజల సమస్యలే నా సమస్యగా భావిస్తూ వస్తున్నానన్నారు. ఇది తెలిసిన ప్రజలు నాకు పూర్తిగా మద్దతు పలుకుతున్నారన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో రూ. 1000కోట్ల అభివృద్ధి జరిగిందన్నారు. ఇంతకు ముందు కల్లూరును పట్టించుకున్న వారే లేరన్నారు. కొత్త బస్టాండ్, రూ. 11కోట్ల ఆసుపత్రి నిర్మాణం, ఇరిగేషన్ శాఖ ఈఈ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ ఇలా అభివృద్ధి కార్యక్రమాలను తీసుకురావడం జరిగిందని సండ్ర స్పష్టం చేశారు.



దూరపు కొండలు నునుపు... సేవచేసే సండ్రకే ప్రజల మద్దతు : తాతా మధు

దూరపు కొండలు నునుపని, దగ్గరుండి సేవచేసే సండ్ర వెంకటవీరయ్య కాదని వేరొకరి అవకాశం ఇచ్చేలా ప్రజలు లేరని, ప్రజలంతా సండ్రకే మద్దతు పలుకుతున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే నా దేవుళ్లు అన్న ఎన్టీఆర్ సూక్తిని అక్షరాల సండ్ర పునికి పుచ్చుకున్నారని తాతా అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గమే నా ఇల్లని, ఇక్కడి ప్రజలే నా దేవుళ్లని ఎప్పుడూ సండ్ర అంటుంటారన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలే అతని సమస్యగా భావించే 10 మంది ఎమ్మెల్యేలలో సండ్రది మొదటిస్థానమన్నారు. ఎప్పుడో పుట్టిన కాంగ్రెస్ పార్టీకి వారెంటీ చెల్లిందని, వారంటీ చెల్లిన కాంగ్రెస్ హామీలను ప్రజలు విశ్వసించడంలేదన్నారు. ధన రాజకీయంతో ప్రజలను అంగట్లో సరుకుల్లా కొనుగోలు చేద్దామనే ఆలోచనలో కొందరు రాజకీయ నాయకులున్నారన్నారు. కనీసం సత్తుపల్లి అభ్యర్థిని ప్రకటించలేని స్థితిలో కాంగ్రెస్ ఉందన్నారు. ఇంతకు మన పార్టీలో ఉండి కేసీఆర్ సూరుడు, వీరుడు, తెలంగాణ కేసీఆర్ వల్లే వచ్చిందని గొప్పగా చెప్పిన నాయకులు పార్టీ మారగానే తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ అంటూ చెప్పుకోవడం సహేతుకం కాదన్నారు. 2001 ముందు తెలంగాణ వచ్చి ఉంటే 1200 మంది తెలంగాణ బిడ్డలు ఆత్మబలిదానాలు చేసుకొనే వారు కాదని తాతా చురకలంటించారు. నెహ్రూ నుంచి మొదలుకొని మన్మోహన్‌సింగ్ వరకు 55 యేండ్లకు పైగా కాంగ్రెస్ పాలన సాగించిందని, వారి పాలనలో ఏ వర్గాన్ని కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. దళితులు, బీసీలు, మైనార్టీల అభివృద్ధిని ఎందుకు చేయలేదన్నారు. ఆసరా పింఛన్లు ఈ విధంగా ఎందుకు ఇవ్వలేకపోయారని నిలదీశారు. 11సార్లు అవకాశం ఇచ్చినా చేయలేని కాంగ్రెస్ ఒక్క అవకాశం ఇవ్వండని ప్రజలని కోరడం సిగ్గుపడాల్సిన విషయమన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సండ్ర వెంకటవీరయ్యకు అత్యధికంగా ఓట్లేసి గెలిపించాలని ఈ సందర్భంగా తాతా మధు ప్రజలను కోరారు. బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణచైతన్య, కల్లూరు జెడ్పీటీసీ సభ్యులు కట్టా అజయకుమార్, మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, ఎంపీపీ బీరవెల్లి రఘు, నాయకులు శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, దొడ్డా శంకరరావు, యాగంటి శ్రీనివాసరావు, కాటంనేని వెంకటేశ్వరరావు, బోబోలు లక్ష్మణరావు, పాలా వెంకటరెడ్డి, వీరమోహనరెడ్డి, వేంసూరు ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, కొరకొప్పు ప్రసాద్ పాల్గొన్నారు. నేడు జరిగే ప్రజా ఆశీర్వాద సభలో సేవలందించనున్న బీఆర్ఎస్ వలంటీర్లకు కృష్ణచైతన్య 1000 టీ-షర్టులను ఏర్పాటు చేశారు.

మధిరలో సీపీఐ(ఎం) ఒంటరిగా పోటీ

- నియోజకవర్గ ఇన్‌చార్జి

చింతలచెరువు కోటేశ్వరరావు



నవతెలంగాణ-ఎర్రుపాలెం

సీపీఐ(ఎం) ప్రతిపాదించిన మిర్యాలగూడెం, వైరా నియోజక వర్గాలలో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీతో సర్దుబాటు ఉంటుందని అలా జరగిన పక్షంలో మధిర లో సీపీఐ(ఎం) ఒంటరిగా పోటీ చేస్తుందని నాయకులు, కార్యకర్తలు ఎన్నికల పోరుకు సిద్ధపడాలని మధిర నియోజకవర్గ ఇన్చార్జి చింతలచెరువు కోటేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఎర్రుపాలెం రామ్ శెట్టి పుల్లయ్య భవనం నందు గామాసు జోగయ్య అధ్యక్షతన పార్టీ మండల స్థాయి విస్తృత అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరావు మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తున్న మతోన్మాద బిజెపిని ఓడించడం కోసమే కాంగ్రెసుతో అవగాహన ఉంటుందని కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల పొత్తు లేకుంటే నవంబర్ ఆరో తారీఖున మధిర అసెంబ్లీ నియోజక వర్గం శాసన సభ ఎన్నికకు సిపిఎం పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండాను ప్రజలందరూ ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, నాయకులు గొల్లపూడి కోటేశ్వరరావు, సగ్గుర్తి సంజీవరావు, నల్ల మోతు హనుమంతరావు, షేక్ లాల, ఆంగోతు వెంకటేశ్వర్లు, షేక్ నాగుల మీరా, రామిశెట్టి సురేష్, మేడగాని తిరుపతరావు, బేతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి పది కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-బోనకల్



మండల కేంద్రమైన బోనకల్లు లోనే గిరిజన కాలనీకి చెందిన పది కుటుంబాలు మంగళవారం బీఆర్ఎస్ లో చేరినట్లు టీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తెలిపారు. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారికి కమల్ రాజు టిఆర్ఎస్ కండువాలను కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. కెసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మధిర నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ లో చేరుతున్నారని ఆయన అన్నారు. బోనకల్ గ్రామ గిరిజన కాలనీకి చెందిన యువకులు బిఆర్ఎస్‌లోకి రావడం చాలా సంతోషకరం అన్నారు. ఈ సారి మధిరలో గెలవబోయేది బిఆర్ఎస్ అని, రాబోయే రోజుల్లో మధిర అభివృద్ధి అగ్రస్థానంలో నిలుస్తుందని లింగాల కమల్ రాజు అన్నారు. పార్టీలో చేరిన వారిలో బోనకల్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ బానోత్ పార్వతీ మురళి, ఆంబోతు సైదా, బాదావత్ రమేష్, బాదావత్ నాగేశ్వరరావు, జర్పల భాస్కర్, బోడా ఆంజనేయులు, బోడ శ్రీనివాస్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బానోతు కొండ, ఆ పార్టీ నాయకులు కరివేద సుధాకర్, గుగులోతు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

హంతకుడు కొత్తపల్లి వినయ్‌ని వెంటనే అరెస్టు చేయాలి

- కేసు నుంచి తప్పించే ప్రయత్నాలు

- అదే జరిగితే పోలీస్ స్టేషన్ ముందు మూకుమ్మడిగా ఆత్మహత్య చేసుకుంటాం

నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు

నవతెలంగాణ - బోనకల్



ఎర్రబోయిన నాగేశ్వరరావును హత్య చేసిన సంఘటనలో కొత్తపల్లి వినయ్‌ను వెంటనే అరెస్టు చేయాలని, కేసు నుంచి తప్పించే ప్రయత్నాలు జరుగుతున్నట్టు తమకు తెలిసిందని అదే జరిగితే బోనకల్ పోలీస్ స్టేషన్ ముందు తాము మూకుమ్మడిగా ఆత్మహత్య చేసుకుంటామని ఎర్రబోయిన నాగేశ్వరరావు భార్య ఉషారాణి, తల్లిదండ్రులు కళావతి, కృష్ణ స్పష్టం చేశారు. తమ తండ్రిని అతి దారుణంగా హత్య చేసిన వినయ్ నరహంతకుడని అతనిని తప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పోలీసులు వెంటనే అతనిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చాలని నాగేశ్వరరావు కుమారుడు సురేందర్, కుమార్తె రమ్య పోలీస్ అధికారులను కోరారు. మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో నాగేశ్వరరావు స్వగృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 26వ తేదీన గోవిందాపురం ఎల్ గ్రామంలో కనక దుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు పేరుతో ఉమ్మనేని రమేష్, ఉమ్మనేని బాబు, కొత్తపల్లి వినయ్ మరికొందరు కలిసి తన భర్తను గొడ్డళ్ళు, గడ్డపారలతో అతి కిరాతకంగా చంపారని తమ కుటుంబాన్ని వీధిన పడేశారని బోరున విలపిస్తూ తెలిపారు. తన భర్తను అతి కిరాతకంగా చంపిన కొత్తపల్లి వినయ్ ను కేసు నుంచి తప్పించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు గ్రామంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ గూండాలు, వినయ్ కుటుంబ సభ్యులు ప్రచారం నిర్వహిస్తున్నారని తెలిపారు. నాగేశ్వరరావు హత్య కేసులో మిగిలిన వారిని అరెస్టు చేసిన పోలీసులు వినయ్ ను అరెస్టు చేయకపోవడంతో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వారు తెలిపారు. మిగిలిన వారందరినీ అరెస్టు చేసిన పోలీసులు వినయ్ పోలీసులకు దొరకలేదా అంటూ వారు పోలీస్ అధికారులను ప్రశ్నించారు. వినయ్ కుటుంబ సభ్యులు లక్షల ఖర్చు పెట్టి అయినా సరే కేసులో లేకుండా చేస్తామని గోవిందాపురం ఎల్ గ్రామంలో సవాళ్లు విసురుతున్నారని వారు తెలిపారు. గ్రామంలో ఉమ్మనేని రమేష్ తో పాటు అనేక సంఘ విద్రోహక సంఘటనలో వినయ్ ఉన్నాడని వారు తెలిపారు. నాగేశ్వరరావు హత్య కేసు నుంచి వినయ్ ను తప్పించితే తాము పోలీస్ స్టేషన్ ముందే మూకుమ్మడిగా ఆత్మహత్య చేసుకుంటామని నాగేశ్వరరావు తల్లి దండ్రులు కళావతి, కృష్ణ భార్య ఉషారాణి కుమారుడు సురేందర్, కుమార్తె రమ్య స్పష్టం చేశారు. పోలీస్ అధికారులు వినయ్ ను వెంటనే అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

గడ్డంపల్లిలో గడపగడపకూ కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-పినపాక

పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండలంలోని గడ్డంపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం గడపగడపకూ కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ తిరిగి కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను వివరించి, నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొంబత్తిని శ్రీను, సీనియర్ నాయకులు పడగ నాగయ్య, యాలం బుచ్చిబాబు, పేరం వెంకటేశ్వర్లు, తోలం అర్జున్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్లను పరిశీలించిన ఆర్టీసీ అధికారులు

పినపాక : మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్, ఈ బయ్యారంలో బస్టాండ్ ను మంగళవారం ఆర్టీసీ అధికారులు పరిశీలించారు. బస్టాండ్ చుట్టూ ప్రహరీ నిర్మాణానికి డీఎం స్వామి, డిఈ అంజయ్య, ఏఈ ఆర్.సురేష్ ఆధ్వర్యంలో బస్టాండ్‌ల యొక్క నక్షాను పరిశీలించారు. అనంతరం ఆర్టీసీ మేనేజర్ స్వామి మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్టీసీ స్థలాలు ఎటువంటి కబ్జాలకు గురి కాకుండా చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. త్వరలో ప్రయాణికులకు పూర్తి స్థాయి సేవలు అందించే విధంగా సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
4
బుధవారం | నవంబర్ 01 2023 | www.navatelangana.com

విద్యార్థులకు స్టేషనరీ కిట్లు అందజేత

నవతెలంగాణ-ఎర్రుపాలెం

మండల పరిధిలోని మీనవోలు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు యరమల నారాయణరెడ్డి ఇటీవల మృతి చెందడంతో గురువారం దశదినకర్మ, సంస్మరణ సభ జరగనుండడంతో వారి కుటుంబ సభ్యులు నూతన సంప్రదాయానికి తెరతీస్తూ ఆయన జ్ఞాపకార్థం మంగళవారం మండలంలోని 43 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు, స్వగ్రామాలైన మీనవోలు, భీమవరంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు 1753 మంది విద్యార్థులు సుమారు 2,20,000/- రూపాయల విలువ చేసే స్టేషనరీ,నోట్ పుస్తకాల కిట్లను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రావు, ఉపాధ్యాయులు, నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జూనియర్ కళాశాలలో జాతీయ సమైక్యత దినం

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం మాట్లాడుతూ స్వాతంత్ర్య వచ్చిన తర్వాత సర్దార్ వల్లభాయి పటేల్ కఠిన నిర్ణయాలతో భారత జాతిని, దేశాన్ని ఐక్యత పర్చారని కొనియాడారు. ఎన్నో త్యాగాలతో సిద్ధించిన స్వాతంత్రాన్ని యువత ఐకమత్యం గా ఉంటూ సుసంపన్నం చేయాలని కోరారు. జాతీయ సేవా పథకం అధికారులు జయప్రకాశ్, మోహన్, అధ్యాపకులు మల్లిక, దుర్గాప్రసాద్, వనిత, పార్ధసారధి, రమ, లక్ష్మీనారాయణ, రాంబాబు, యాకయ్య, ఖాసీం, బాబురావు, కవిత, కృష్ణవేణి, పాషా, సుధీర్, సతీష్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

కార్మిక వ్యతిరేక విధానాల ప్రభుత్వాలను కూలదోయాలి

నవతెలంగాణ- ఖమ్మం

కార్మిక వ్యతిరేక విధానాల ప్రభుత్వాలను కూలదోయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మంలోని గిరి ప్రసాద్ భవన్‌లో ఏఐటీయూసీ 104వ ఆవిర్భావం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలరాజు, ఖమ్మం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు సిహెచ్.సీతామహాలక్ష్మి, గారపాటి అశోక్, కోశాధికారి షేక్ ఇబ్రహీం, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ.వెంకన్న పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డిపై దాడి అమానుషం

నవతెలంగాణ-కారేపల్లి

దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై దుండగులు దాడి చేసి గాయపర్చటం అమానుష చర్య అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ అన్నారు. కారేపల్లి బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజాస్వామ్యయుతంగా ఎదుర్కోలేక ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభాకర్ రెడ్డిపై దాడికి పాల్పడన దానికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, రైతు బంధు జిల్లా సభ్యులు ఉన్నం వీరేందర్, నాయకులు హన్మకొండ రమేష్, నర్సింగ్ శ్రీనివాసరావు, దారావత్ బద్యూలాల్, ఎస్‌కె. గౌసుద్దీన్, బానోత్ కుమార్, భూక్య చందూనాయక్, కరణ్ సింగ్, రోషయ్య, బానోత్ కోటి, సోమందులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గుడ్ షెపర్డ్ చర్చ్‌లో పువ్వాడ ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మంనగరం రోటరీ నగర్ లోని గుడ్ షెపర్డ్ చర్చిలో రెవ.సత్యపాల్ అధ్వర్యంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గెలుపును కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాన్ కాంతా రావు, ప్రవీణ్ కుమార్, క్రిష్టఫర్, ఆనంద్ బాబు, సజ్జన్ పాల్, బి.ప్రసాద్ రావు, కేజే రావు, బాబు రావు ఉన్నారు.

మండలంలో 90 శాతం ప్రచారం పూర్తి

నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని 22 గ్రామాలలో 90 శాతానికి పైగా 6 గ్యారంటీలపై ప్రచారం జరిగిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్కను నియోజకవర్గ ప్రజలు గత మూడు పర్యాయాలు ఆదరించి భారీ మెజార్టీని అందించారన్నారు. అలాగే మళ్ళీ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే దమ్మున్న నాయకుడు భట్టి విక్రమార్కని నాలుగోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో ఆయా గ్రామ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రచార శైలిని క్లస్టర్ ఇంచార్జీలతో సమీక్షించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను గ్రామాల్లో 90 శాతం మేర ప్రజలకు నాయకులు వివరిస్తూ పథకాల యొక్క ఆవశ్యకతను వివరించినట్టు తెలిపారు. మధిర నియోజకవర్గం రూపురేఖలు మార్చడంలో భట్టి కృషి ఎంతో ఉందని అన్నారు. రానున్న రోజుల్లో మధిర నియోజకవర్గం రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండబోతుందని, అందుకు ప్రతీ కార్యకర్త కంకణం కట్టుకొని పార్టీ విజయం కోసం పని చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో క్లస్టర్ ఇంచార్జిలు మోదుగు సుధీర్ బాబు, కర్నాటి రామ కోటేశ్వరరావు, ఏర్రంశెట్టి సుబ్బారావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, గూడ నరసయ్య శాస్త్రి, కందుల పాపారావు తదితరులు ఉన్నారు.

ఉక్కు మహిళా ఇందిరమ్మ

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో 39వ వర్ధంతి

నవతెలంగాణ- ఖమ్మం

ఉక్కు మహిళా దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్‌లు తెలిపారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (సంజీవరెడ్డి భవనం)లో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ 39వ వర్ధంతిని నిర్వహించారు. తొలుత తుమ్మల నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్, మాజీ ఎంఎల్సీలు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణలు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ ఏఎంసీ ఖమ్మం చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, పిసిసి సభ్యులు జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఐఎన్టీయుసీ జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, యెర్రం బాలగంగాధర్ తిలక్, మలీదు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చోటా బాబా, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఖమ్మంరూరల్ : మండల పరిధిలో సాయిగణేష్ నగర్‌లోని పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి మంగళవారం నిర్వహించారు. పొంగులేటి ప్రసాద్‌రెడ్డి –శ్రీలక్ష్మి దంపతులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కన్నేటి వెంకన్న, మద్ది వీరారెడ్డి, నాగండ్ల శ్రీనివాసరావు, రవికుమార్, ముత్తగూడెం సర్పంచ్ భుజంగరెడ్డి పాల్గొన్నారు.



కారేపల్లి : కారేపల్లి లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 39వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లోని రాజీవ్ విగ్రహం వద్ద ఇందిరాగాంధీ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా టీపీసీసీ మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్‌లు మాట్లాడారు.

ఎర్రుపాలెం : భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 39వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రయోజనాల కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టారని కొనియాడారు. కార్యక్రమంలో భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, శీలం ప్రతాప్‌రెడ్డి, బండారు నర్సింహారావు, మల్లెల లక్ష్మణరావు, కడియం శ్రీనివాసరావు, అనుమోలు వెంకట కృష్ణారావు, పిల్లి బోస్ బాబు, కంచర్ల వెంకటనర్సయ్య, గుడేటి బాబురావు, ఇస్మాయిల్, పాండు రంగారావు, తల్లపురెడ్డి నాగిరెడ్డి, శీలం ఉమామహేశ్వరి, వేజెండ్ల సాయి, సూరంశెట్టి రాజేష్, రావూరి నారాయణ, జానీ భాషా, బొర్రా నారాయణ, బాణవత్ శ్రీను, దేవరకొండ శ్రీను, నంద్రు జనార్ధన్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీ ఉషోదయ విద్యాలయ పూర్వ విద్యార్థుల ఔదార్యం

మానసిక వికాస కేంద్రానికి చేయూత

నవతెలంగాణ-నేలకొండపల్లి



జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకొని నేలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీ ఉషోదయ రెసిడెన్షియల్ విద్యాలయం పూర్వ విద్యార్థులు తమ ఔదార్యం ప్రదర్శించారు. 1990- 91 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు మంగళవారం ఖమ్మంలోని మానసిక వికలాంగుల కేంద్రాన్ని సందర్శించారు. అట్టి కేంద్రంలో నిర్వాహకులు దివ్యాంగ విద్యార్థులకు చేస్తున్న సేవలను, విద్యా బోధన, వారిలో మానసిక నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు చేస్తున్న కార్యక్రమాలను చూసి చలించిపోయారు. పాఠశాలలో నిర్వాహకులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గత అనేక ఏళ్లుగా మానసిక విద్యార్థులకు సేవలు చేస్తున్న ప్రభుత్వం గుర్తించకపోవడంతో పాటు ఎటువంటి నిధులను మంజూరి చేయడం లేదని నిర్వాహకులు తమ ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. దాతలు అందించిన సహాయ సహకారాలతోనే మానసిక వికాస కేంద్రాన్ని అనేక సమస్యల నడుమ కొనసాగిస్తున్నట్లు తెలిపారన్నారు. మానసిక వికాస కేంద్రంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వాహకుల చెప్పిన మాటలు విన్న పూర్వ విద్యార్థులు మానసిక వికాస కేంద్రం పేరుతో విద్యార్థులకు చేస్తున్న సేవలు వెలకట్టలేనిదిగా భావించి తమ సంఘం తరపున కొంత ఆర్థిక సహాయాన్ని అందించేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా అందరిని సంప్రదించి పదివేల రూపాయల నగదును పోగేసి మానసిక వికాస కేంద్రం నిర్వాహకులకు విద్యార్థుల భోజన ఖర్చుల నిమిత్తం అందజేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉసిరికాయల శ్రీను, రమేష్, సత్యనారాయణరెడ్డి, లింగస్వామి, చల్లగుండ రమేష్, మీరా తదితరులు పాల్గొన్నారు.



మత్స్య సొసైటీలో సభ్యత్వం పునరుద్ధించాలని వినతి

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలం గేటుకారేపల్లి పెద్ద చెరువు మత్స్య సోసైటీలో తొలగించిన గిరిజనేతర మత్స్యకారులను వెంటనే సోసైటీలో తీసుకోవాలని కోరుతూ మంగళవారం సింగరేణి తహసీల్దార్ వంకాయల సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. మత్స్య సంపద పై ఆధారపడి జీవిస్తున్న మత్స్య సోసైటీ సభ్యుల 40 మందిని ఏకపక్షంగా తొలగింపు చేశారని ఇది అన్యాయమని తెలిపారు. గేటుకారేపల్లిలో 1987లో అన్ని వర్గాల వారు 80 మందితో సోసైటీ ఏర్పాటు చేయటం జరిగిందని 30 ఏండ్లుగా కలిసిమెలిసి సోసైటీ నడిపించామన్నారు. సోసైటీలలో పూర్వ సభ్యులను తొలగించకూడదని, నూతనంగా గిరిజనేతరులకు సభ్యత్వం ఇవ్వకూడదని అధికారులు తెలిపారని, తొలగించిన మత్స్య సోసైటీ సభ్యుల సభ్యత్వాలను పునరుద్ధించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు తురక నారాయణ, మత్స్య సహకార సంఘం నాయకులు పిట్టల సత్యనారాయణ, అడప వీరయ్య,తురక సాంబయ్య, బుడిగ సత్యనారాయణ, రెడ్డిబోయిన సత్యనారాయణ, పిట్టల వెంకటేశ్వర్లు, రెడ్డిబోయిన కొండయ్య, సిహెచ్.రామకృష్ణ, జనార్ధన్, రామకోటి, లక్ష్మినారాయణ, వీ.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ కు ఎంపికైన ఆర్జేసి విద్యార్థులు

అభినందించిన ఆర్జేసి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన కానిస్టేబుల్ పోస్టుల సెలక్షన్లో ఖమ్మం నగరం లోని ఆర్జేసి కళాశాల విద్యార్థులు 12 మంది ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ కళాశాల నుండి 2023 సంవత్సరంలో 12 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు. భవిష్యత్ లోనూ ఇదే ఒరవడి కొనసాగించేందుకు యాజమాన్యం అన్ని రకాల చర్యలు తీసుకుందని వెల్లడించారు. కాగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఆయన మంగళవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారుల మన్ననలు పొందిన సూర్యనారాయణ

ఘనంగా సన్మానించిన ఖాతాదారులు

నవతెలంగాణ-వేంసూరు

వేంసూరు ఆంధ్రాబ్యాంక్ నుండి నేటి యూనియన్ బ్యాంక్ వరకు సుదీర్ఘకాలం అటెండర్గా విధులు నిర్వహించి నేడు పదవి విరమణ చేస్తున్న కొండపల్లి సూర్యనారాయణ బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులు పలువురు ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఖాతాదారులు మాట్లాడుతూ బ్యాంకుకు వచ్చిన ఖాతాదారుల పట్ల గౌరవిస్తూ నిరక్షరాసులకు సైతం సహాయ సహకారాలు అందిస్తూ అందరి మన్నెలి పొందిన సూర్యనారాయణ పదవి విరమణ చేయటం ఖాతాదారులకు ఇబ్బంది అయినప్పటికీ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని అన్నారు.

మధిరలో సంబరాలు

జరుపుకున్నా చంద్రబాబు అభిమానులు

నవతెలంగాణ-మధిర

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లిక్కర్ స్కాం కేసులో మంగళవారం జైలు నుంచి బయటకు వచ్చిన సందర్భంగా మధిరలో డాక్టర్ రామనాథం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు భారీగా చేరుకొని మధిర ఎన్టీఆర్ సర్కిల్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు బాణాసంచాలు స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లాది హనుమంతరావు, చెరుకూరి శేఖర్ బాబు, కొణదని పాల్గొన్నారు.

బాబు చిత్రపటానికి పాలాభిషేకం

వేంసూరు : నారా చంద్రబాబు నాయుడుకు మంగళవారం హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల హర్ష వ్యక్తం చేస్తూ చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బొంతు భాస్కరరావు విజయలక్ష్మి చల్లగుండ్ల రాములు జిలాని ఏసుబాబు తదితరులు ఉన్నారు.

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు టీవీ బహూకరించిన గ్రేట్ విజన్ క్లబ్

నవతెలంగాణ-వైరా

వైరా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు గ్రేట్ విజన్ క్లబ్ 50 వేల రూపాయల విలువగల టివిని మంగళవారం బహూకరించింది. లయన్ సిహెచ్వి మురళీ మనుమరాలు విహాత్రిలోక పుట్టిన రోజు సందర్భంగా 650 మంది విద్యార్థులు ఉన్న గురుకుల పాఠశాలకు 58 ఇంచల టివిని బహూకరించారు. గ్రేట్ విజన్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా సిహెచ్వి మురళి టివి బహూకరించటం అభినందనీయంఅన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్సి లగడపాటి ప్రభాకరరావు, గంగవరపు కిషన్, పాల్గొన్నారు.

రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు

నవతెలంగాణ-మధిర

తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు, సంక్షేమ పథకాలకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు కోరారు. మంగళవారం ఉదయం మధిర పట్టణంలోని వైరా రోడ్డు నందు బీఆర్ఎస్ పట్టణ ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని ఓటును అభ్యర్థించారు. అలానే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మధిర పట్టణ అభివృద్ధి సాధ్యమైందని, 100 పడకల ఆసుపత్రి, మినీ ట్యాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పార్కుల నిర్మాణం సహా కోట్లాది రూపాయల అభివృద్ధిని మధిర కు అందించిన ఘనత కేసీఆర్ దే అన్నారు. మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వంలో మధిర ప్రజలు భాగస్వామ్యం ఉండాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారానికి సిద్ధంగా బీఆర్ఎస్ పార్టీ ప్రచార రథాలు

- జెండా ఊపి ప్రారంభించిన ఎంపీపీ, జెడ్పీటీసీ

నవతెలంగాణ-దుమ్ముగూడెం

ఇంకో నెల రోజుల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎన్నికల ప్రచారం కోసం ప్రచార రథాలను సైతం సిద్ధం చేశారు. మంగళవారం మండలకేంద్రమైన లక్ష్మీనగరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద డాక్టర్ తెల్లం వెంకట్రావు విజయాన్ని కాంక్షిస్తూ సిద్ధం చేసిన ప్రచార రథాలను ఎంపీపీ రేసు లక్ష్మీ, జెడ్పీటీసీ తెల్లం సీతమ్మలు పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు,



నడికుడి ఎంపీటీసీ సోడే తిరుపతిరావు, ప్రచార కమిటీ అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు, యూత్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అల్లాడి వెంకటేష్, జిలకర గంగరాజు, పార్టీ సీనియర్ నాయకులు కొత్తూరు సీతారామారావు. పెదనల్లబల్లి ఉపసర్పంచ్ మడకం భూపతిరావు, నాయకులు జంగిటి రాము, మర్మం గంగరాజు, కొండపల్లి నరేంద్ర,కణితి రవి, బాడిశ రామారావు తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు, మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు

ఎస్.ఐ. రాజ్ కుమార్

నవతెలంగాణ-బూర్గంపాడు

తెలంగాణ పోలీస్ శాఖ ఇచ్చిన పిలుపులో భాగంగా అక్టోబరు 21 (ఫ్లాగ్ డే)నుండి 31 వరకు వారం రోజులు "పోలీస్ అమరవీరుల సంస్మరణ" కార్యక్రమాలలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో అమర జవాన్లకు జోహార్లు, నివాళులు అర్పించారు. జనవిజ్ఞాన వేదిక భద్రాద్రి జిల్లా కమిటీ, బూర్గంపాడు పోలీస్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజ్ కుమార్, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరావులు మాట్లాడుతూ దేశంకోసం తమ ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా అసువులు బాసిన అమర జవాన్లను స్ఫూర్తిగా తీసుకుని యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండ ఉత్తమ పౌరులుగా ఎదగాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చీన్యా శివప్రసాద్, విద్యార్థులు, ఐటీసీ మిస్సన్ జెవివి మండల బాధ్యులు కామేశ్వర రావు, అదనపు ఎస్ఐ నారాయణ, కానిస్టేబుల్స్ స్వామి, సతీష్, సరోజినీ నాయుడు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచుకోని బొగ్గుట్ట

- నెరవేరని హామీలు

- ఇల్లందును ఏం అభివృద్ధి చేశారో సీఎం కేసీఆర్ చెప్పాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-ఇల్లందు

నేడు జరగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఇల్లందు సభలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ల డిమాండ్ చేశారు. గతంలో ఇల్లందును సింగరేణి సంస్థను విడదీయలేమని సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందులో స్ట్రట్ పిట్ మైన్ ను మ్యూజియంగా మారుస్తామని, బయ్యారం ఐరన్ ను సింగరేణి సంస్థ ద్వారా పరిశ్రమ ఏర్పాటు చేస్తామన్నారు. సీతారామ ప్రాజెక్టు రోళ్లపాడు రిజర్వాయర్ ద్వారా ఇల్లందుకు సాగు నీరు అందిస్తామన్నారు. బీడీ పరిశ్రమ ఏర్పాటు చేస్తామన్నారు. ఇల్లందుకు ప్యాసింజర్ రైలు తెస్తామన్నారు. అత్యంత పెద్ద గిరిజన నియోజక వర్గం 3 జిల్లాలలోకి పోయి అస్తిత్వాన్ని కోల్పోయిన ఇల్లందుకు పూర్వ వైభవం తెస్తామన్నారు. ఇల్లందు ప్రజలు కోరుకుంటున్నట్లు ఇల్లందును రెవెన్యూ డివిజన్, కోమరారం, బోడు, సుదిమళ్ళ



మండలాలు చేయాలనే డిమాండ్ చేస్తూ అఖిల పక్షం అనేక ఉద్యమాలు చేసినా తమరి చెవిన పడలేదు. పై అంశాలన్నిటి పై ముఖ్య మంత్రి కేసీఆర్ ఇల్లందు సభలో ముందు తెలపాలని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబి దేవులపల్లి యాకయ్య నగర్ జరిగిన సభలో డిమాండ్ చేశారు. ఈ సభలో మన్యం మోహన్ రావు, ధారావత్ రాందాస్, సంతోష, కోటమ్మ సుజాత, కాంతి, హుస్సేన్ కౌసల్య వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా మల్లు నందిని విక్రమార్క ప్రచారం

నవతెలంగాణ-మధిర

పట్టణంలోని 9, 10 డివిజన్లో ప్రచారంలో భాగంగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేయబోయే హామీలను ప్రతి ఒక్కరికి వివరించారు.. వచ్చే ఎన్నికల్లో మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ తొమ్మిదేళ్ల కేసీఆర్ ప్రజలను మోసం చేశాడని అన్నారు. కాంగ్రెస్ వస్తే ప్రతి ఒక్కరికి ఇండ్లు కట్టుకోడానికి 5 లక్షలు, కాంగ్రెస్ పార్టీ మహిళలకు భరోసా పథకం కింద రూ.2500 ఇస్తుందన్నారు. ప్రతి గృహిణికి 200 యూనిట్ల లోపు ఇంటికి విద్యుత్ ఉచితం



అన్నారు. కాంగ్రెస్ వస్తే ఇచ్చిన హామీలు మొత్తం కచ్చితంగా అమలు చేస్తుందని, గత పదేళ్లుగా పేదలను పీడించిన ఈ ప్రభుత్వం పోతే వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో 500కే గ్యాస్ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండలో చోరీ

నవతెలంగాణ-ముదిగొండ

మండల కేంద్రమైన గ్రామానికి చెందిన గొల్లపల్లి రామకృష్ణ ఇంట్లో పట్టపగలు దొంగలు చొరబడి రూ40 వేలు, నగదుతోపాటు, బంగారం, వెండి పట్టీలను చోరీకి గురయ్యాని బాధితులు రామకృష్ణ మంగళవారం తెలిపారు. ఏఎస్ఐ సాంబశివరావు, ఫింగర్ ప్రింట్స్ జిల్లా పోలీస్ విభాగం సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించి వివరాలు సేకరించారు. సుమారు 1.50 వేలు విలువ చేసే బంగారు ఆభరణాలు దొంగలు ఎత్తుకెళ్లారని బాధితులు లబోదిబోమంటున్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

నవతెలంగాణ-మధిర

మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 39వ వర్ధంతి సందర్భంగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క, సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారతదేశ ఉక్కు మహిళ, దేశ ఏకైక మహిళ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురం శెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా, మున్సిపాలిటీ కౌన్సిలర్ కోనదని కుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజు, బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణా నాయక్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫయాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం బాబు, మువ్వా వెంకయ్య బాబు, పారుపల్లి విజయ్ కుమార్, కోట వెంకటకృష్ణ, టీవీ రెడ్డి, యన్నం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

కల్లూరు : పట్టణం సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో భారతదేశపు మొదటి మహిళా ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి మంగళవారం మట్ట రాగమయ దయానంద్ ఘనంగా నివాళు లర్పించారు.

సంస్థానాల విలీనంలో పటేల్ కీలక భూమిక

- ఐటీడీఏ పీవో

నవతెలంగాణ-భద్రాచలం

స్వాతంత్ర్యం అనంతరం సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి కృషిచేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఐటిడిఏ సమావేశం హాలులో నిర్వహించిన సమావేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ హైదరాబాద్, జునాగడ్ లాంటి సంస్థానాలు భారతదేశంలోని విలీనం చేసిన ఘనత పటేల్ కు దక్కుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మనమ్మ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ తానాజీ, ఏవోభీమ్, ఏడి అగ్రికల్చర్ ఉదయ భాస్కర్, మేనేజర్ ఆదినారాయణ, జీసిసి డివిజనల్ మేనేజర్ విజయకుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలి

- చింతకానిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

వైరా సీఐ సాగం

నవతెలంగాణ-చింతకాని

ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వైరా సీఐ సాగర్ పేర్కొన్నారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం చింతకాని మండలంలోని పలు గ్రామాల్లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సాగర్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళి పాటించాలని గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉండేవిధంగా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేందర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ



సాగర్ జలాలతో వైరా రిజర్వాయర్ నింపాలి

- పంటలు ఎండిపోకుండా రక్షించాలి
- వందలాది మంది రైతులతో

కలెక్టర్ గౌతమ్‌కు వినతి

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా రిజర్వాయరును సాగర్ జలాలతో నింపి ఆయకట్టు పరిధిలో ఇరవై ఐదు వేల ఎకరాల్లో పంటలు రక్షించే చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వందలాది మంది రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గౌతంను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘాల ప్రతినిధులు వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో పంటలు పరిస్థితిని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. వైరా రిజర్వాయరులో ప్రస్తుతం 13 అడుగులు లోపు నీటి నిల్వ ఉన్న నేపథ్యంలో పంటలకు సాగునీరు అందించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరింతగా నీటి మట్టం తగ్గిపోతే పంట కాలువలకు సమృద్ధిగా నీరు అందక పంటలు ఎండిపోయి అవకాశం ఉందని, ఇప్పటికే చివరి ఆయకట్టు పరిధిలో పంటలు ఎండి పోయాయని వివరించారు. ఇరవై ఐదు వేల ఎకరాల్లో పంటలు సాగు చేసి రైతులు పెట్టుబడి పూర్తిగా ఖర్చు చేసి చేతికొచ్చే పంట తాలుగా మారే పరిస్థితి దాపురించిందని, వరి పంట పొట్ట దశ దాటి ఈన దశలో ఉన్నదని, కొన్ని రకాల వరి గింజ పోసుకునే దశలో ఉన్నదని వరి పొలంలో సమృద్ధిగా నీరు అందక పోతే రైతులకు భారీ నష్టం జరిగిందని వివరించారు. స్పందించిన కలెక్టర్ గౌతం ఆయకట్టు పరిధిలో పంటలు సంపూర్ణంగా రైతులు చేతికి రావడానికి అవసరమైన సాగు నీరు వారబంధి పద్ధతిలో ఎన్ని తడులు అవసరం ఉంటుందని రైతులను అడిగారు. కలెక్టర్ గౌతం పంటలు ఎండిపోకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో బొంతు రాంబాబు, శీలం వెంకట నర్సిరెడ్డి, మందడపు మధు సూదనరావు, దాసరి దానియేలు, తోట నాగేశ్వ రరావు, యమాల గోపాలరావు, ఏదునూరి సీతారాములు, పారుపల్లి కృష్ణా రావు, తోటకూర రామయ్య మేడా శరబంధి, చింత నిప్పు చలపతిరావు, సూర్యదేవర వెంకట కృష్ణ, బాణాల శ్రీనివాసరావు, సురేందర్‌రెడ్డి, నర్వనేని అశోక్, హరి వెంకటేశ్వర రావు, బెజ వాడ వీరభద్రం, పోదిల హరినాథ్, ప్రసాద్, వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.



మధిరలో 6న నామినేషన్

- సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ

సభ్యులు పొన్నం

నవతెలంగాణ- ముదిగొండ

మధిర ఎన్నికల బరిలో సిపిఐ(ఎం) పోటీ చేస్తుందని సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. ముదిగొండ మచ్చా వీరయ్య భవనంలో కార్యకర్తల విస్తతస్థాయి సమావేశం పార్టీ నాయకులు టిఎస్ కళ్యాణ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈసమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.గ్రామ గ్రామాన పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎన్నికల ప్రచారానికి సిద్ధంగా ఉండాలన్నారు. మధిర గడ్డపై ఎర్రజెండాను ఎగరవేసేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించేది సిపిఐ (ఎం) పార్టీయేని ఆయన చెప్పారు. పేదల సమస్యలు పరిష్కారానికి ఎర్రజెండే మార్గమన్నారు. ఈనెల 6న మధిరలో నామినేషన్ వెయ్యనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నామినేషన్ కార్యక్రమానికి భారీ సంఖ్యలో కార్యకర్తలు నాయకులు హాజరుకావాలని పొన్నం వెంకటేశ్వరావు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు బండి పద్మ, వాసిరెడ్డి వరప్రసాద్, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, వైస్ఎంపిపి మంకెన దామోదర్, నాయకులు మందరపు వెంకన్న, వేల్పుల భద్రయ్య, బట్టు రాజు, మరికంటి వెంకన్న, కందిమల్ల తిరుపతి, చెన్ను అంజయ్య మేడా నారాయణ, కందుల భాస్కరరావు, యంద్రపల్లి రవికుమార్, వత్సవాయి సైదులు, బెజవాడ వెంకటేశ్వరరావు, చావా శ్రీనివాసరావు, తొర్తి సైదులు, మొక్క సత్యనారాయణ, ఎస్కె ఉస్మాన్ పాషా, కుర్రి ఉపేందర్, నంగునూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

నేను మీ వాడిని...మీలో ఒకడిని...

- పాలేరు గడ్డమీద పుట్టాను....

పరాయి వ్యక్తులు మనకు అవసరమా..?

- పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

"నేను మీ వాడిని....మీలో ఒకడిని... పాలేరు గడ్డమీద పుట్టాను..పరాయి వ్యక్తులు మనకు అవసరమా..? మనం పరిపాలించుకోలేమా... మరోసారి నా పాలేరు ప్రజలు నాకు సేవ చేసే భాగ్యం కల్పించండి" అని పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి కోరారు. మండలంలోని జగన్నాథపురం, కొక్కిరేణి, ఎర్రగడ్డ, తిమ్మక్కపేట, తాళ్లచెరువు గ్రామాలలో మంగళవారం ఉపేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామ గ్రామాన మహిళలు హారతులు పట్టారు.



కోలాటం డబ్బు వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల జీవితాలలో వెలుగులు నింపారన్నారు. ఈ గడ్డలో పుట్టిన నన్ను కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారిని నమ్మితే మోసపోతారని, వచ్చే వారంతా పదవులను ఆశించి రాజకీయ లబ్ధి కోసమేనని పేదలకు సేవ చేసే వారిని గుర్తించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న, ఎంపీపీ బోడమంగిలాల్, డిసిసిబి డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, సర్పంచులు దేవరం దేవేందర్ రెడ్డి, గంట నిర్మల కృష్ణ, జోగుపర్తి వెంకటేశ్వర్లు, వంచర్ల అలివేలు, మంగ సత్యనారాయణ రెడ్డి, ఆలుస్యం నాగేశ్వరరావు, గడిపూడి రాజా పాల్గొన్నారు.

ఖమ్మంలో అరాచక పాలన

- మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ- ఖమ్మం

యధా ముఖ్యమంత్రి...తధా మంత్రులు అన్న చందంగా అటు రాష్ట్రంలో ఇటు జిల్లాలో పాలన సాగిందని మాజీ మంత్రి, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. మంగళవారం ఖమ్మంలోని బ్లూమింగ్ మైండ్స్ స్కూల్ అండ్ కాలేజీ యాజమాన్యం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, నిధులు, నియామకాలపై ఏర్పడిన తెలంగాణలో పేపర్ల లీకులతో నిరుద్యోగుల ఆత్మస్థైర్యం దెబ్బతిని ఆత్మహత్యల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్మార్గపు చర్యల వల్ల ప్రభుత్వం ప్రతిష్ఠ దిగజారుతోందని, ఎంత చెప్పినా పట్టించుకునే పరిస్థితి లేకనే నేను ఆ పార్టీ నుండి బయటకు రావాల్సి వచ్చిందని చెప్పారు. యధా ముఖ్యమంత్రి తదా మంత్రులు అన్నట్లు ఖమ్మంలో కూడా ఒక నాయకుడు అరాచక పరిపాలన సాగిస్తున్నాడని, అయన అరాచకాలకు అడ్డుకట్ట వేయడం కోసమే సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ నన్ను ఇక్కడ పోటీకి పెట్టారని,



దయచేసి రాబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, కాలేజీ కరస్పాండెంట్ అశోక్ రెడ్డి, వీరారెడ్డి, మైనారిటీ నాయకుడు చోటా బాబు, శెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

రమణగుట్టలో ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం నగరంలో రమణగుట్టలో కరాటే వేణు ఆధ్వర్యంలో తుమ్మల నాగేశ్వరరావు గెలుపును ఆకాంక్షిస్తూ మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ఈ డివిజన్‌ను ఎంతో అభివృద్ధి చేశాను..మరింతగా అభివృద్ధి చేసి డివిజన్ సమస్యలను పరిష్కరిస్తాని, ఓటు అనే ఆయుధానికి ఉపయోగించుకుని ప్రజలే అభివృద్ధి పథంలో నడవాలని సూచించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 పథకాలు గురించి వివరించారు. కార్యక్ర మంలో బాలసాని లక్ష్మీనారాయణ, జావీద్, కమర్తపు మురళి, 58వ డివిజన్ నాయకులు సాయి, నాగరాజు, భీమరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరో డివిజన్‌లో ఆత్మీయ సమ్మేళనం

నగరంలోని ఆరవ డివిజన్‌లో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ సోనియమ్మ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు వివరించారు. కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్, మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధ కిషోర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పొరేటర్లు కమర్తపు మురళి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు యడవల్లి వీరయ్య, డివిజన్ నాయకులు యేజెళ్ళ ప్రసాద్, అప్పన పిచ్చయ్య, తాళ్లూరి రాము, గొట్టిముక్కల నాగేశ్వరరావు, మాగం రజనీ, లక్ష్మి, స్వరూపారాణి పాల్గొన్నారు.

సండ్ర కృషితో కల్లూరు చేరిన గోదావరి జిల్లాలు

- ఎండుతున్న పంటలకు

ప్రాణం పోసిన సండ్ర

నవతెలంగాణ-కల్లూరు

ఎండుతున్న పంటలను కాపాడేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ ఆదేశాలతో సాగర్ ఎడమ కాలువకు సాగునీరు విడుదల చేయడంతో



గోదావరి జలాలు మంగళవారం కల్లూరు చేరాయి. ఖరీఫ్లో సాగుచేసిన వరి పైరు పొట్ట దశకు చేరి కంకి వేసే సమయంలో వర్షాలు పడక సాగునీరు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతుంటే ఈ విషయాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య దృష్టికి తీసుకుపోగా పంటల పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడంతో గోదావరి జలాలతో పంటలు తడిపేందుకు ముఖ్యమంత్రి నిర్ణయించారు. వరంగల్ జిల్లా తొర్రూరు వాగులోకి ఎస్ఆర్ఎస్పీకాలవ ద్వారా సాగునీరు వదిలి అవి పాలేరు జలాశయం చేరుకున్నాయి. పాలేరు జలాశయం నీటిమట్టం పెంచుతూనే సోమవారం ఉదయం ఎడమ ఎడమ కాలువకు 1500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగింది. ఆ నీరు కల్లూరు చేరాయి. పొట్ట దశలో ఉండే ఎండిపోయే పంటలకు సాగునీరు అందించి రైతుల ఆశలు నెరవేరేందుకు సండ్ర కృషి ఎనలేనిదని పలువురు రైతులు హర్ష వ్యక్తం చేస్తున్నారు. మధిర బ్రాంచ్ కాలవ పరిధిలోని ఎక్కువ ఆయకట్టు ఉండటంతో మధిరబ్రాంచ్‌కి మంగళవారం 750 క్యూసెక్కులు నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ కాలవ అయకట్టు 25 కిలోమీటర్లు పొడవు ఉన్నది. మంగళవారం సాయంత్రానికి 20వ కిలోమీటర్ల వరకు నీటి సర్కిల్ చేసి అక్కడి నుంచి నీటి నిల్వను కాలువలో పెంచి మేజర్లకు, మైనర్లకు, విడుదల చేస్తున్నారు. డిఈ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జనవరిలో శాఖ సిబ్బంది నీటి సరఫరాను పరిశీలిస్తూ పంటలకు అందే విధంగా పర్యవేక్షిస్తున్నారు. సాగునీరు విడుదల చేయడం వల్ల పొట్ట దశ, కంకి వేసే దశలో ఉన్న వరి పేరుకు వరం లాంటి తడని రైతులంటున్నారు. ఎమ్మెల్యే కృషి మరువలేనిదని ఎమ్మెల్యేకి రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

సీఎం కేసీఆర్ సభను బహిష్కరిస్తున్నాం

- బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తాం
- విలేకరుల సమావేశంలో

తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక

నవతెలంగాణ-ఇల్లందు

నేడు ఇల్లందులో జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను బహిష్కరిస్తున్నామని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నేతలు పేర్కొన్నారు. స్థానిక 21 ఫిట్ ఏరియా మొండితోగు సమీపంలోని మామిడి తోటలో మంగళవారం ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రెబెల్ అభ్యర్థిగా లాకావత్ దేవీలాల్ నాయకుని నామినేషన్ వేయాలని ఉద్యమకారులు తీర్మానం చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమం ముందంజలో నడవడంలో ఇల్లందు ఉద్యమకారుల కీలకపాత్ర పోషించిందన్నారు. నాటి నుండి నేటి వరకు కేసీఆర్ నాయకత్వంలో బాటలో నడుస్తూ పదవులు వచ్చినా రాకపోయినా వలస నాయకులు ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ఉద్యమకారులు పదవులు రాకుండా చేసిన ఆత్మస్థైర్యం దెబ్బతినకుండా నాటినుండి నేటి వరకు బీఆర్ఎస్ పార్టీలోనే వుంటూ పార్టీకి సేవచేస్తూ వస్తున్నామని తమ ఆవేదన వేలబుచ్చుకున్నారు.

ఇల్లందు నియోజకవర్గంలో ఉద్యమకారులను పార్టీ



పదవులు సైతం రాకుండా అడ్డుపడుతున్నటువంటి నాయకులపై ఇల్లందు నియోజకవర్గంలో వలస నాయకులు ఉద్యమకారులకు పార్టీ బాధ్యతలు ఇవ్వకుండా కనీసం ప్రభుత్వ పథకాలు రాకుండా సంక్షేమ కార్యక్రమాలకు సైతం ఉద్యమకారులను పిలవకుండా అవమాన పరుస్తున్నారని అన్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు భానోత్ హరిప్రియ హర్సింగ్ నాయక్ వీళ్లకు తోడు మాతోటి ఉద్యమ నాయకుడు దిండిగల రాజేందర్ ఉద్యమకారులను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కనీసం ప్రభుత్వ పథకాలు దళిత బంధు, గృహలక్ష్మి, నామినేటెడ్ పదవులలో పార్టీ పదవులలో ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ఉద్యమకారులను అనుచివేయడం కోసమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నవని ఉద్యమకారులకు అదే విధంగా ఇల్లందు నియోజకవర్గ ప్రజానీకం గమనిస్తుంది. రాబోయే రోజులలో బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు మీ బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ లాకావత్ దేవి లాల్ నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రెంటాల బుచ్చిరెడ్డి, బయ్యారం మండలం మాజీ అధ్యక్షులు గోపగాని వెంకన్న, కామేపల్లి మండల మాజీ అధ్యక్షులు తుర్కదాసు, ఆత్మ కమిటీ చైర్మన్ ఇల్లందు మండల మాజీ అధ్యక్షులు అజ్మీర భావ్ సింగ్ నాయక్, మాజీ రాష్ట్ర కార్యదర్శి సిరిమల రాజు ఆదివాసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం నరసింహారావు, ఇల్లందు పట్టణ మాజీ యువజన అధ్యక్షుడు ఆదూరి రవి మాదిగ, టేకులపల్లి మాజీ మండల అధ్యక్షుడు భూక్య లాల్ నాయక్, వేముల వెంకటరమణ, రమేష్ గౌడ్, దండు రామచందర్, జార క్రిష్ణ, కంచర్ల శ్రీనివాస్, హరి గోపాల్ శర్మ, మాజీ యువజన రాష్ట్ర కార్యదర్శి సిరిమల రాజు, గౌస్ సురేష్, సాహు, బండి రమేష్, జై నర్సింగ్, కామేపల్లి మండల మాజీ కార్యదర్శి కొండమీద రవి, బానోత్ జగదీష్, గంట వెంకటేశ్వర్లు, కంది కొమరయ్య, ఎస్.కె ఖాజా, ముత్యాల శ్రీనివాస్, కోమటి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



మహానీయుడు సర్దార్ వల్లబాయ్ పటేల్

- కలెక్టర్ ప్రియాంక అలా

నవతెలంగాణ పాల్వంచ

స్వాతంత్ర్యనంతరం సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి కృషి చేసిన మహానీయుడు సర్దార్ వల్లబాయ్ పటేల్ అని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. సర్దార్ వల్ల బాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఐడీఓసీ కార్యాలయపు సమావేశపు హాలులో నిర్వహించిన ఏక్తా దివాస్ కార్యక్రమంలో ఆమె పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్, జునాగడ్ లాంటి సంస్థానాలు భారతదేశంలోని విలీనం చేసిన ఘనత అతనికే దక్కుతుందని చెప్పారు. ఇంగ్లాండ్‌లో భారిష్టర్ పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగి వచ్చి దేశంలో జరుగుతున్న జాతీయ ఉద్యమానికి ఆకర్షితులై బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా మహాత్మా గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న స్వాతంత్ర ఉద్యమంలో పాలుపంచుకున్నాడని చెప్పారు. దేశ విభజన అనంతరం అనేక ప్రాంతాలలో జరిగిన అల్లర్లను చాక చక్యంతో అణిచివేశారని ఆమె చెప్పారు. పటేల్ జాతీయ సమైక్యతకు ప్రతికనీ, భారత ప్రథమ హెూంశాఖ మంత్రిగా దేశ ప్రజలకు అమూల్యమైన సేవలు అందించారని అతని సేవలను కొనియాడారు. స్వదేశీ సంస్థలను విలీనం చేసి దేశ ఐక్యతకు పాటుపడ్డారని చెప్పారు. అనంతరం అధికారులతో ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డిఓ మధుసూధన్ రాజు, డీపీఓ రామకాంత్, డీఎం సివిల్ సప్లై త్రినాథ్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, డీఎస్ఓ రుక్మిణి దేవి తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్యం వీడీఏ సర్క్యులర్ జారీ : సీఐటీయూ

నవతెలంగాణ-కొత్తగూడెం



సింగరేణి కార్మికులకు పెరిగిన వీడీఏ చెల్లింపు కోసం యాజమాన్యం అక్టోబర్ 31న సర్క్యులర్ జారీ చేసిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీ నుండి వీడీఏ (మారేడు కరువు భత్యం) 1.8 శాతం పెరుగుదలతో 11.8 శాతంగా వున్న వీడీఏ 13.6 శాతం అవుతుందని అన్నారు. గత నెల యాజమాన్యం సర్క్యులర్ జారీ చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో కార్మికులకు గత నెల చెల్లింపు చేయలేదని దానిని ఈ నెల జీతంలో లెక్కించడమే కాకుండా సెప్టెంబర్ నెల చెల్లించాల్సింది ఈనెలలో ఎల్ఎంఏ (గత నెల సవరణ) కింద పే స్లిప్ నందు చూపించడం జరుగుతుందని తెలిపారు. ఈ పెరిగిన వీడీఏ నవంబర్ 30 వరకు ఉంటుందని తెలిపారు. యాజమాన్యం కార్మికుల మనోభావాలను అర్థం చేసుకుని వెంటనే సర్క్యులర్ జారీ చేసినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడంలో సీఐటీయూ ముందు భాగాన ఉంటుందని ఇప్పటికైనా కార్మికులు అర్థం చేసుకోవాలన్నారు.

సమస్యలను పరిష్కరించే వరకూ ఎన్నికలను బహిష్కరించండి

- మావోయిస్టు కరపత్రాలు వెలువడంతో కలకలం

నవతెలంగాణ-గుండాల



కార్మికులు, విద్యార్థులు, మహిళలు, రైతులు, కూలీల్లారా.. మీ సమస్యలను ఆయా పార్టీలు, నాయకులు పరిష్కరించే వరకూ జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించండని ఇల్లందు నర్సంపేట ఏరియా కమిటీ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) పేరుతో గుండాల మండల పరిధిలోని జామరగూడెం గ్రామం ఆంజనేయ విగ్రహం సమీపంలో కరపత్రాలు మంగళవారం వెలువడ్డాయి. దాంతో స్థానిక పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. రానున్న ఎన్నికల దృష్ట్యా కరపత్రాల వెల్లువపై మండల వ్యాప్తంగా జనాల్లో చర్చనీయాంశమైంది. కరపత్రాల సారాంశం ఇలా ఉంది. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడానికి వ్యతిరేకించాలని, ఆర్టీసీ ప్రైవేటీకరణను నిలిపి వేయాలని, ఓపెన్ కాస్తులను రద్దు చేయాలని, ఉత్పత్తి రంగాల్లో కాంట్రాక్టు కార్మికులను, ఔట్సోర్సింగ్ కార్మికులను, క్యాజువల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, డిపెండెంట్ ఉద్యోగులను వెంటనే భర్తీ చేయాలని, కార్మికుల నిజ వేతనాలు పెంచాలని, వస్త్ర కార్మికులు చిన్న తరహా ఉత్పత్తిదారుల హక్కులను చిన్న తరహా మ్యానుఫ్యాక్చరింగ్ రంగాల హక్కులను అడగాలని.. పై సమస్యలన్నింటినీ పరిష్కరించే వరకు ఎన్నికల పార్టీలు మా గడపలు తొక్కొద్దని కార్మికులు తెగేసి చెప్పండని పిలుపునిచ్చారు.



దానధర్మ ట్రస్ట్ సేవలు మరింత విస్తృతం

- ట్రస్ట్ చైర్‌పర్సన్ గంటా రాధా

నవతెలంగాణ-మణుగూరు

దానధర్మ ట్రస్ట్ సేవలు విస్తృతం చేస్తున్నట్లు ట్రస్ట్ చైర్‌పర్సన్ గంట రాధా తెలిపారు. మంగళవారం అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అశ్వాపురం మండలం పాములపల్లి ఎస్టి కాలనీ గండిబోయిన ప్రసాద్ అనే యువకుడు కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న రాధా వారి బృందంతో పాములపల్లి గ్రామానికి చేరుకొని వారి బాగోగులు తెలుసుకొని ట్రస్టు ద్వారా నిత్యావసర సరుకులు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, దానధర్మ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

కేటీఆర్..పార్టీలో చేరమని ఆహ్వానించారు

- ఉన్నతమైన పదవీ బాధ్యతలు అప్పగిస్తే

బీఆర్ఎస్ పార్టీలో చేరతాం

- కేసీఆర్ సభలో పాల్గొనడం లేదు
- విలేకరుల సమావేశంలో

మున్సిపల్ మాజీ చైర్మెన్ మడత వెంకట గౌడ్

నవతెలంగాణ-ఇల్లందు

ఇటీవల మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీలోకి తనను ఆహ్వానించారని, ఎంపీ వద్దిరాజు ద్వారా సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారని మాజీ మున్సిపల్ చైర్మెన్ మడత వెంకట గౌడ్ అన్నారు. స్థానిక ఏక్తా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేడు జరగనున్న ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొంటున్నట్లు కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు సరికాదన్నారు. తనకు ఉన్నతమైన పదవి బాధ్యతలు అప్పగిస్తే బీఆర్ఎస్ పార్టీలో చేరతామన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆహ్వానిస్తే హైదరాబాద్ వెళ్లి కలుస్తామన్నారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు వచ్చాయని ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. అభిమానుల అండతో ప్రజాక్షేత్రంలో నిలుచున్నానన్నారు. గతంలో సతీమణి మడత రమా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా తను మున్సిపల్ వైస్ చైర్మెన్‌గా కాంగ్రెస్ పార్టీలో గెలిచి బీఆర్ఎస్ పని చేశామని అన్నారు. రూ.120 కోట్ల అభివృద్ధి పనులు నిర్వహించామన్నారు. నాడు కార్పొరేషన్ పదవి ఇస్తామని సముచిత స్థానం కల్పిస్తామని లేకపోతే ఎమ్మెల్సీ సైతం ఇచ్చే అవకాశం కల్పిస్తామని సీఎం కేసీఆర్ వాగ్దానం చేశారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానించారని తెలిపారు. 2014లో ఎమ్మెల్యేగా కోరం కనకయ్యను గెలిపించామని అన్నారు. దశాబ్దాలుగా నియోజవరములో అనేక ప్రజాప్రతినిధులను గెలిపించడంలో కీలకపాత్ర పోషించామన్నారు. ప్రస్తుతం అభిమానులు ప్రజాపిష్టం మేరకు చర్చించి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశాల్లో మాజీ కౌన్సిలర్లు, అభిమానులు పాల్గొన్నారు.





పచ్చని తెలంగాణలో రక్తపుటేరులు

- ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్సీ తాత ఆరోపణ

నవతెలంగాణ-భద్రాచలం

ఎంపీపై దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు, అందుకు బాధ్యుడైన వ్యక్తిపై, దీని వెనుక ఉన్న కుట్ర దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పచ్చని తెలంగాణలో రక్తపుటేరులు పారటం దురదృష్టకరమని ఉభయ ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గం ఇన్‌చార్జి తాతా మధు వ్యాఖ్యానించారు. భద్రాచ లంలో మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీది గత చరిత్ర అంతా నేరచరిత్ర అని, రక్తపు చరిత్ర అని పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలు జరగటం శోచనీయ మన్నారు. గతంలో ఎన్నికల సందర్భంలో ఎప్పుడు తెలంగాణలో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకో లేదన్నారు. ఎంపీపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్, బీజేపీ నేతలకు నోరు అదుపుతప్పి ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని, ఇవన్నీ ప్రజలు గమనిస్తు న్నారని, రానున్న ఎన్నికల్లో ఈ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పటం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. ఈ పాత్రికే సమావేశంలో బీఆర్ఎస్ భద్రాచలం అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అరికెల తిరుపతి రావు, తాండ్ర రమణ, నర్రా రాము, రమేష్ గౌడ్, మామిడి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

పాయంకు 'గాంధీ' గండం

- కాంగ్రెస్‌లో టికెట్ రాకపోవడంతో తిరుగుబాటు దారిలో గాంధీ?
- నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం పేరిట సమావేశం



నవతెలంగాణ-బూర్గంపాడు

పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు అదే పార్టీ నియోజకవర్గ నాయకులు, మాజీ జెడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీతో గండం ఎదురయ్యే అవ కాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఆశించి భంగపడిన బూర్గంపాడు మండలం పోలవరం గ్రామానికి చెందిన బట్టా విజయ్ గాంధీ తిరుగుబాటు బావుటా ఎగుర వేసినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పాయం పేరును అధిష్టానం ప్రకటించడంతో తీవ్ర నిరాశకు గురైన బట్టా విజయ్ గాంధీ తన రాజకీయ భవిష్యత్తుకు దారులు వెతుకుతున్నట్టు తెలుస్తోంది. గత రెండు, మూడు రోజుల నుంచి సోషల్ మీడియా ద్వారా తనకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటే క్రమంలో నియోజ కవర్గంలో మార్పు తీసుకురావాలని, మార్పు రాజకీయం రావాలని...అంటూ పేర్కొంటున్నారు. ఈ సమయంలో గాంధీ తిరుగు బాటు అభ్యర్థిగా (స్వతంత్ర అభ్యర్థిగా) బరిలో నిలుస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ మేరకు ఈ విషయంపై నియోజకవర్గం స్థాయిలో చర్చ సాగుతోంది. అదేవిధంగా బూర్గంపాడు నియోజక వర్గంగా ఉన్న సమయంలో, పినపాక నియోజక వర్గం ఉన్న సమయంలోను బూర్గంపాడు మండలం నుంచి ఇంతవరకు ఏ పార్టీ కూడా ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈ మండల వాసిని ప్రకటించలేదు. ఈ ఎన్నికల్లో బూర్గంపాడు మండలం నుంచి బట్టా విజయ్ గాంధీ పేరును కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తుందని ఆశగా ఎదురుచూసిన మండల వాసులకు నిరాశే ఎదురైంది..!

భంగపడిన గాంధీ....!

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 17 మంది గాంధీ భవన్‌లో టిక్కెట్ ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో బట్టా విజయ్ గాంధీ కాంగ్రెస్ పార్టీలో టిక్కెట్ ఆశిస్తున్న వారిలో మొదటి వరుసలో ఉన్నాడని చెప్పవచ్చు. ఈ మేరకు గత మూడు సంవత్సరాలుగా క్షేత్రస్థాయిలో పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాలలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును పొందారు. పినపాక నియోజకవర్గంలోని మణుగూరులో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి యాత్రను విజయవంతం చేయడంలో గాంధీ తన వంతుగా కృషి చేశారని పేరు ఉంది. అదే విధంగా రేవంత్ రెడ్డి స్వయంగా గాంధీ అని పిలుస్తూ కార్యకర్తల్లోనూ గాంధీ పట్ల ప్రత్యేకతను చాటారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఫైర్ బ్రాండ్ రేణుకా చౌదరి, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యల సూచనలు, సలహాలు పాటిస్తూ నియోజకవర్గంలో సైనికులు వలె పని చేస్తూ ఈ జరగబోయే ఎన్నికల్లో టిక్కెట్ రేసులో ముందంజలో ఉన్నారు.

పొంగులేటి ఎంట్రీతో మారిన రాజకీయం..!

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరటంతో పినపాక నియోజకవర్గంలో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో మార్పులు చోటు చేసుకు న్నాయి. అప్పటివరకు బట్టా విజయ్ గాంధీకి అనుకూ లంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ రాజకీయ పవనాలు పొంగు లేటి ఎంట్రీతో మారి పోయాయి. అయినప్పటికీ పొంగు లేటి అనుచరుడిగా పేరుగాంచిన మాజీ ఎమ్మెల్యే పాయం, పినపాకలో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఆశిస్తున్న విషయం తెలిసినప్పటికీ, బట్టా విజయ్ గాంధీ తన ప్రయత్నాలను విడవలేదు. తనదైన శైలిలో నియోజ కవర్గంలోని అన్ని గ్రామాలలో పాదయాత్రలు.. గడపగ డపకు కాంగ్రెస్... ప్రజల వద్దకు కాంగ్రెస్ ఆరు గ్యారెం టీ పథకాలు.. ప్రచారం చేస్తూ ముందంజలో నిలిచి.. సర్వేలలో సైతం తనకంటూ ఒక ప్రత్యేకతను విజయ్ గాంధీ చాటుకున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన రెండవ లిస్టులో పాయం పేరును ప్రకటించడంతో విజయ్ గాంధీ భంగపడ్డారు.

ఆత్మీయుల సమ్మేళనం పేరిట సమావేశం

నియోజకవర్గ పరిధిలోని ఆశ్వాపురం మండలం మొండికుంట గ్రామంలోని కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం పినపాక నియోజకవర్గం నాయకులు, మాజీ జెడ్పిటిసి, టిక్కెట్ ఆశించి భంగపడ్డ బట్టా విజయ్ గాంధీ నియోజకవర్గ స్థాయి ఆత్మీయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తనకు టిక్కెట్ విషయంలో జరిగిన అన్యాయంపై గాంధీ వివరించారు. ఈ సమావేశానికి పినపాక అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గుండాల, కరకగూడెం, పినపాక, మణుగూరు, బూర్గంపాడు, అశ్వాపురం, మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావడం విశేషం.

తిరుగుబాటు బావుటా తప్పదా..?

కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించి టిక్కెట్ రేసులో ముందుండి మరి.. టికెట్ ఆశించి భంగపడిన బట్టా విజయ్ గాంధీ తిరుగు బాటు బావుటా ఎగరవేస్తారా? లేదా? అనే విషయంపై నియోజకవర్గంలో తీవ్రస్థాయిలో చర్చ సాగుతోంది. స్వతంత్ర అభ్యర్థిగా రంగంలో దిగేందుకే బట్టా విజయ్ గాంధీ రంగ సిద్ధం చేసుకుని ఆత్మీయుల సమావేశం పేరట సమావేశం నిర్వహించారనే ప్రచారం జోరుగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరగకముందే కాంగ్రెస్ పెద్దలు నియోజకవర్గ బాధ్యులు ఈ విషయంపై విజయ్ గాంధీతో చర్చలు జరిపి శాంతింప చేస్తారా ? లేక తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తారా? అనే విషయం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి 'పాయం' వెంకటేశ్వర్లుకు 'గాంధీ' గండం తప్పుతుందో... లేదో... వేచి చూడాల్సిందే...!?



పురపాలకంలో పటేల్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-కొత్తగూడెం

సర్దార్ వల్లభ్ భాయి పటేల్ జయంతి వేడుకలను కొత్తగూడెం పురపాలక సంఘము యందు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. మంగళవారం సర్దార్ వల్లభ్ భాయి పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. పటేల్ జయంతి వేడుకలలో భాగంగా మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది "రాష్ట్రీయ ఏక్తా దివస్" ప్రతిజ్ఞ చేయడం జరిగినది. మున్సిపల్ కమిషనర్ మాట్లాతుడూ సర్దార్ వల్లభ్ భాయి పటేల్ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి పటేల్ గట్టి కృషిచేయడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ జి.రఘు, మున్సిపల్ మేనేజరు ఎల్.సత్యనారాయణ, టౌన్ ప్లానింగ్ ఆఫీసరు, మున్సిపల్ ఏఈ, సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగ, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుండి మినహాయించాలి

- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.రాజు

నవతలెంగాణ-కొత్తగూడెం

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వికలాంగ ఉపాధ్యాయులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, ఫీడింగ్ మదర్స్‌కు, రిటైర్మెంట్ దగ్గరలో ఉన్న వయోవృద్ధులకు కేటాయించినటువంటి జనరల్ ఎలక్షన్స్ 2023 విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ మంగళవారం కలెక్టర్, ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలాకు విన్నవించినట్ట టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగవైకల్యం గలవారికి, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి, ఫీడింగ్ మదర్స్‌కు, రిటైర్మెంట్ దగ్గరలో ఉన్న వయోవృద్ధులకు కేటాయించిన ఎలక్షన్ విధులను వారి శారీరక అనారోగ్యం దృష్ట్యా నిర్వహించుటకు సాధ్యపడదని, కాళ్ళు చేతులు లేని వారికి, కంటిచూపు సరిగా లేనివారికి, డయాలసిస్ పేషెంట్లకు, హార్ట్ సర్జరీ చేయించుకుని బాధపడుతున్న వారికి, క్యాన్సర్ పేషెంట్లకు ఎలక్షన్ విధులు కేటాయించబడినవని, అటువంటివారు ఎలక్షన్ విధులు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని, అటువంటి వారిని ఈ ఎన్నికల విధుల నుండి మినహాయించాలని వారు కలెక్టర్‌ని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.హరిలాల్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు వి.సరియా పాల్గొన్నారు.

సమస్యాత్మక నియోజకవర్గం

- ప్రశాంతంగానే గత మూడు ఎన్నికలు
- సాయంత్రం 4 గంటలు వరకే పోలింగ్

నవతెలంగాణ-అశ్వారావుపేట



ఎన్నికల కమిషన్ సోమవారం పోలింగ్ సమయం నోటిఫికేషన్ విడుదల చేస్తూ అశ్వారావుపేట నియోజక వర్గాన్ని సమస్యాత్మక నియోజక వర్గంగా గుర్తించి, పోలింగ్ సమయం సైతం ఉదయం 7 గంటలు నుండి సాయంత్రం 4 గంటలు వరకే నిర్ణయించింది. అయితే ఈ నియోజక వర్గంలో ఇప్పటికే మూడు దఫాలు ఎన్నికల జరిగాయి. ఈ ఎన్నికల్లో ఎలాంటి అసాంఘిక చర్యలు, సమస్యలు తలెత్తకుండా నే ఎన్నికల నిర్వహణా చరిత్రను బట్టి తెలుస్తుంది. అసెంబ్లీ సాదారణ ఎన్నికల్లో అశ్వారావుపేట నియోజక వర్గం ఎన్నికల అధికారులు, సహాయ అధికారులుగా విధులను సమర్ధవంతంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. మొదటి సారిగా 2009 లో ఐటీడీఏ నాటి పీఓ శరత్, సయ్యద్ ఆస్కర్ రజా, 2014 లో ఐటీడీఏ పీఓ దివ్య, సి.హెచ్ నరేందర్, 2018లో జేసీ కర్నాటి వెంకటేశ్వర్లు, రాఘవరెడ్డిలు విధులు నిర్వహించారు. 2023లో ప్రస్తుతం అదనపు కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు ఎన్నికల అధికారి, ఏఈఆర్‌ఓగా తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్‌లు ఈ విధులను నిర్వహిస్తున్నారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణా తరగతులు

నవతెలంగాణ-ఇల్లందు



ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల శిక్షణా కార్యక్రమం ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. శిక్షణకు 379 సిబ్బంది, పీఓ, ఏపీఓ అధికారులు పాల్గొన్నారు. ఇల్లందు రిటర్నింగ్ అధికారి (ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్) భూసేకరణ జే.కాశయ్యా ఎన్నికల విధివిధాలను తెలియపరిచారు. ఇల్లందు, బయ్యారం, కామేపల్లి తహసీల్దార్లు పర్యవేక్షించారు. తహసిల్దార్ పోస్టల్ బ్యాలెట్ 365 దరఖాస్తులు వచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ శిక్షణా తరగతుల నోడల్ అధికారి టీఎస్ఎల్ స్వామి పాల్గొన్నారు.



ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకుల హత్యా రాజకీయాలు

నవతెలంగాణ-మణుగూరు

మాట్ దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు హత్యాయత్నాన్ని చేయడాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంగారావు తీవ్రంగా ఖండించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో ఇటువంటి దాడులు సరికాదన్నారు. ఎన్నికల సమయంలో ప్రజాస్వామ్య విధంగా ఆయనను ఎదుర్కొనే సత్తా లేక ఈ విధమైన దాడులకు పాల్పడడం దారుణం అన్నారు. దాడిని ప్రజాస్వామ్య వాదులంతా పార్టీలకతీతంగా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. శాంతియుతంగా ఎన్నికల ప్రచారం చేసుకుంటున్న ప్రభాకర్ రెడ్డి పై హత్యాయత్నం చేయడం బాధాకరమన్నారు. ప్రజలు చేతుల్లో గెలవడం చేతకాక కాంగ్రెస్ నాయకులు దొడ్డి దారుణ దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ సకాలంలో తెలంగాణ ఇచ్చుంటే చాలా మంది ప్రాణాలు పోకుండా ఉండే వన్నారు. సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. రైతుల కోసం సీఎం కేసీఆర్ ఉచితంగా 24 గంటలు కరెంటు ఇస్తున్నారన్నారు. అలాగే పెట్టుబడి సాయం అందజేస్తు రైతు బీమా చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారం కోసం గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలో ఎక్కడలేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నట్లు ఆయన తెలిపారు.



సరిహద్దులు దాటి మండలానికి చేరుకున్న వలస కూలీలు

నవతెలంగాణ-జూలూరుపాడు

సొంత రాష్ట్రాలలో పనులు లేక, ప్రతి సంవత్సరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలానికి చత్తీస్గడ్, ఒరిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఆదివాసి కూలీలు వలస వస్తుంటారు. జూలూరుపాడు మండలంలో మిర్చి, పత్తి పంటలు నాలుగు నుండి ఐదు వేల ఎకరాల్లో పండిస్తుంటారు. ప్రతి సంవత్సరం మండలంలో మిర్చి కోతలకి 8000 నుండి పదివేల వరకు ఆదివాసి కూలీలు పిల్లలతో మూటముల్లే సదురుకొని వస్తుంటారు. మండలంలో కూలీల కొరత ఉండడంతో కొన్ని సంవత్సరాల క్రితం పక్క రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకువచ్చేవారు. అప్పటినుండి ప్రతి సంవత్సరం మిర్చి కోతలకు పక్క రాష్ట్రాల నుంచి కూలీలు వస్తూనే ఉన్నారు. కుటుంబాలతో తరలివచ్చిన ఆదివాసి కూలీలలు పొలాల్లోనే గుడారాలు ఏర్పాటు చేసుకుని, వంటలు, నిద్ర రోజువారీ పనులన్నీ అక్కడే చేసుకుంటారు.

రైతులు వారికిపొలాల్లోనే నీరు, విద్యుత్తు, వంట చెరుకు ఇలా అన్ని వసతులు కల్పిస్తుంటారు. ఈ సందర్భంగా కూలీలు మాట్లాడుతూ మాకు ఇక్కడ రైతులు అన్ని వసతులు కల్పిస్తూ మమ్మల్ని ప్రేమగా చూసుకుంటారని అందుకే ప్రతి సంవత్సరం ఇక్కడికే వస్తుంటామని తెలిపారు. మిర్చి తోటలకంటే ముందుగా పత్తి పంట వస్తుండడంతో ఈ సంవత్సరం కూలీలు పత్తి తీయడానికి ముందుగానే జూలూరుపాడు మండలానికి చేరుకున్నామని తెలిపారు. ఇక్కడ కూలీల కొరత ఉండి, పక్క రాష్ట్రాల నుంచి కూలీలు వస్తుండడంతో మండల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఓటింగ్ శాతం పెంచేందుకు కళాజాత నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

ఇంటర్మీడియట్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికలలో 166 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ తక్కువగా జరిగినట్లు గుర్తించామని చెప్పారు. అట్టి పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు కళాజాత కార్యక్రమాల ద్వారా అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలని డీపీఆర్ఓను ఆదేశించారు. మెప్మా మహిళా స్వయం సహాయక సంఘాలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. పరిశ్రమల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లోని ప్రధాన కూడలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా ఓటర్లు వారి పోలింగ్ బూత్ సమాచారం ఓటర్ల కార్డులో మార్పులు చేయు అభ్యర్థులు వివరాలు ఫలితాలు తదితర అంశాలను యాప్ ద్వారా పొందవచ్చు అని చెప్పారు. రాజకీయ పార్టీలు ప్రజా ప్రతినిధులు ఏమైనా సమావేశాలు, సభలు, ర్యాలీలు, వాహనాల ద్వారా ప్రచారం తాత్కాలిక ఎన్నికల కార్యాలయం ఏర్పాటు, మైక్, డీజే ఏర్పాటు, హెలికాప్టర్స్, ఎలిప్యాడ్ తదితర అనుమతులకు సంబంధించి 48 గంటల ముందుగా సంబంధిత రిటర్నింగ్ అధికారి లేదా జిల్లా ఎన్నికల అధికారికి సువిధ కాండేట్ యాప్ లేదా వివిధ వెబ్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎన్నికల సంఘం మొబైల్ అప్లికేషన్ దరఖాస్తులను ఎన్నికల నిర్వహణలో భాగం చేయడం ద్వారా ప్రజలకు రాజకీయ పార్టీలకు వ్యయ ప్రయాసలు తగ్గిస్తుందని చెప్పారు. సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో డీఆర్డిఓ మధుసూదన్ రాజు, శ్రీనాథ్ బాబు, పంచాయతీ అధికారి రమాకాంత్, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్ల చారి, ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, యువజన క్రీడల అధికారి పరంధామ రెడ్డి, డిపిఆర్ఓ శ్రీనివాస్, తహసిల్దార్‌లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ చిత్రపటానికి నివాళులు..

నవతెలంగాణ-చండ్రుగొండ

దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు దారం గోవిందరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, తుమ్మలపల్లి సురేష్, మాలోతు బొజ్జ నాయక్ , నల్లమోతు రవణ ,బొర్రాసురేష్, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



బీటీపీఎస్‌లో పటేల్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మణుగూరు

స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని, హోమ్ మంత్రి బర్డోలీ వీరుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో ఘనంగా నిర్వహించారు. మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి ప్లాంట్ సీఈ బిచ్చన్న పూలమాల వేశారు. ఈ సందర్భంగా బిచ్చన్న మాట్లాడూతూ స్వాతంత్ర అనంతరం దేశంలో ఏర్పడ్డ అనిశ్చితిని, అనైక్యతను తన చతురతతో వల్లబాయ్ పటేల్ పరిష్కరించారని అన్నారు. ఆయన మార్గంలోనే జెన్కో కార్మికులందరూ కుల మతాలకు, ప్రాంతాలకు అతీతంగా కుటుంబ సభ్యులుగా పని చేసి సంస్థను ముందంజలో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైసీసీ, ఎస్ఈ, డీఈ, ఇంజనీర్లు, ఇంజనీర్ల సంఘాలు,కార్మిక సంఘాలు, అకౌంట్స్ సెక్షన్ ప్లాంట్ కార్మికులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి

- భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి పార్టీతోనే సాధ్యం



నవతెలంగాణ-చర్ల

భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే వ్యక్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కారం నరేష్ అన్నారు. మంగళవారం కుర్ణపల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ స్వార్ధ రాజకీయాలు కాకుండా ప్రజాపక్షాన పోరాడే నాయకులను ఆదరించాలని, ఏ ఆపదలో ఉన్న ఆదుకునే నాయకత్వం కమ్యూనిస్టు నాయకులకు మాత్రమే ఉంటుందని అవినీతి లేకుండా మంచి పాలన అందించాలని లక్ష్యమే పార్టీ అభ్యర్థులకు ఉంటుందని గతంలో కుంజ బొజ్జి, సున్నం రాజయ్యల పాలనని ఆదర్శంగా తీసుకెళ్లడానికి ప్రతి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని లక్ష్యంతో పార్టీ అభ్యర్థి సాగుతాడని ఇతర పార్టీ లాగా అమ్ముడుపోయే వ్యక్తిత్వం ఉండబోదని ఆయన అన్నారు. ఏజెన్సీ నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో నడిపించాలనే లక్ష్యంతో ఎన్నికల బరిలో నిలుపుతున్న పార్టీ అభ్యర్థికి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్రపల్లి సాంబశివరావు, ఇర్ప సత్యం, కోరం సత్యం గ్రామస్తులు పాల్గొన్నారు.

భద్రాచలంలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు

- పాల్గొన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

52 రోజులపాటు జైల్లో ఉండి బెయిల్ పై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు విడుదలైన సందర్భంగా భద్రాచలం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద సంబరాలు నిర్వహించారు. భారీ సంఖ్యలో హాజరైన తెలుగుదేశం కార్యకర్తలు బానసంచాలు పేల్చి, జై చంద్రబాబు నినాదాలతో జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నినదించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ అజీమ్ కొడాలి శ్రీనివాస్ సన్‌లు మాట్లాడుతూ అక్రమంగా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసి సైకో ఆనందాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చూపిస్తున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో వైఎస్ఆర్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.


తెలుగుదేశం సంబరాలలో పాల్గొన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు

ఎన్నికల వేళలో ప్రధాన ప్రత్యర్థి పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకే వేదిక మీద సందడి చేశారు. చంద్రబాబు నాయుడు అరెస్టుపై వచ్చే సానుభూతి ఓట్లగా మలుచుకోవాలన్న లక్ష్యంతో ఇరు పార్టీల ముఖ్య నాయకులు తెలుగు ఉత్సవాలలో పాల్గొన్నారు. ప్రధానంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు తన ముఖ్య అనుచరులతో రాగ కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ వర్ధంతి

నవతెలంగాణ-కొత్తగూడెం

మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ వర్ధంతిని కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించాంరు. మంగళవారం స్థానిక బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తీలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బి-బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్యా అధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రి పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాంతయ్య మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి ఏకైక మహిళ ప్రధాన మంత్రి 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు 1980లో 4వ పర్యాయం ప్రధాన మంత్రిగా పనిచేసిందని చెప్పారు. జవహర్ లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ప్రధాన మంత్రికి కార్యదర్శిగా జీతం లేకుండా ఇందిరా పనిచేసిందని తెలిపారు. దేశ అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ అనేక కార్యక్రమాలు చేసి దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించిందినీ కొనియాడారు. బ్యాంకుల జాతీయ కరణ చేసిన మహిళా ప్రధాని ఇందిరా గాంధీ అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కలిపాక సత్యనారాయణ, గంటి రాంచేందర్, మొద్దు శీను తదితరులు పాల్గొన్నారు.



టేకులపల్లి మండల కేంద్రమైన టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత నేత మాజీ ప్రధాని ఉక్కు మహిళ భారతరత్న గ్రహీతస్వర్గీయ ఇందిరా గాంధీ 39వ వర్ధంతి మండల అధ్యక్షుడు భూక్య దేవానాయక్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల మంగళవారం నివాళు లర్పించారు. ఇందిరా గాంధీ దేశానికి సేవలను అభివృద్ధిని కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ రాసమాల నరసయ్య, ఎస్‌టీసెల్ మండల అధ్యక్షులు బానోత్ సరిలాల్, రవీందర్ సింగ్, లవ్ కుమార్, ధర్మనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి యువకుడు మృతి

నవతెలంగాణ-చండ్రుగొండ

మండలంలోని బాలికుంట-మద్దుకూరు గ్రామల మధ్య ద్విచక్రవాహనం అదుపుతప్పి ఓ యువకుడు మృతి చెందిన మంగళవారం జరిగింది. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం మండలంలోని మద్దుకూరు గ్రామానికి చెందిన బోడా నందుకుమార్ (18) ద్విచక్రవాహనంపై మద్దుకూరు వైపు వెళ్ళాడు. వాహనం అదుపుతప్పడంతో రోడ్డుపై పడిన యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి తల్లిదండ్రులు లేరని గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ మాచినేని రవి తెలిపారు.

గడప గడపకూ బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-బూర్గంపాడు

పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు గెలుపే లక్ష్యంగా మండల కేంద్రంలోని 230 బూత్‌లోని గౌతమీపురం కాలనీలో గడప గడపకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ డోర్ టూ డోర్ స్టికర్స్ అంటిస్తూ.. కారు గుర్తుపై ఓటు వేసి రేగా కాంతారావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మైనారిటీ జిల్లా అధ్యక్షులు, ఎన్నికల మండల ఇంచార్జి అన్వర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ భూపల్లి నర్సింహారావు, పట్టణ అధ్యక్షులు సోహెల్ పాషా, మండలమైనా రిటీ అధ్యక్షులు సాదిక్, నాయకులు వెంకటేశ్వర్లు, అలీ, రామకృష్ణ, నాగరాజు, శ్రీను, కాలనీ బిఆర్ఎస్ యూత్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

క్రైస్తవ హక్కుల పరిరక్షణ దళం అధ్యక్షునిగా ఇస్సాక్

నవతెలంగాణ-జూలూరుపాడు

"క్రైస్తవ హక్కుల పరిరక్షణ దళం" ఉమ్మడి ఖమ్మం జిల్లా (సిఆర్పిఎఫ్) అధ్యక్షునిగా గోరపుడి ఇస్సాక్‌ని నియమించారు. మంగళవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి పాస్టర్స్ సమావేశం సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో వెంగన్నపాలెం నందు క్రీస్తు సంఘం ప్రార్థన మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సిఆర్పిఎఫ్ నేషనల్ ప్రెసిడెంట్ గూడూరు పాల్ ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. లౌకిక రాజ్యమైన భారతదేశంలో మణిపూర్ లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, మతాలకు అతీతంగా ఇలాంటి ఘటనలు ఖండిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ లీగల్ అడ్వొకేట్స్ భావన రంగారావు, మీడియా ఇన్‌చార్జిలు, ఏపీ స్టేట్ లీడర్స్, వివిధ మండలాల క్రైస్తవ నాయకులు, పాస్టర్స్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-మణుగూరు

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. మంగళవారం పివీ కాలనీ కామ్రేడ్ కేఎల్ మహేంద్ర భవన్ వద్ద జరిగిన కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ వై.రాంగోపాల్ ఏఐటీయూసీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందే 1920లో ముంబైలో అక్టోబర్ 31న ఏఐటీయూసీ ఆవిర్భవించిందని అన్నారు. ఈ సమావేశంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మల్లెల రామ నరసయ్య, ట్రెజరర్ ఆవుల నాగరాజు, ఫిట్స్ సెక్రటరీలు శ్రీనివాసరావు, ఆంటోని రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి : మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా కేక్ కట్ చేసి మంగళవారం నిర్వహించారు. సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుగులోతు రాంచందర్ మాట్లాడారు. కార్యక్రమంలో మండల నాయకులు శ్రీను, శ్రీరాములు, భద్రయ్య, వీరన్న, మధు, రవీందర్, లక్ష్మణ్, సోనీ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ సేవలు మరువలేనివి



నవతెలంగాణ-అశ్వాపురం

దేశానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, ఓరుగంటి భిక్షమయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆమె వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, బట్ట సత్యనారాయణ, కాక రాములు, జానపాటి నాగేశ్వరరావు, కొండబత్తుల ఉపేందర్, లోడిగ నర్సింహా రావు, కొమరం భాస్కర్, గుర్రం చెన్నయ్య, పద్దం నరసింహారావు, కంట్లమయ్య, మల్లెం కరుణ్, రామకృష్ణ, కన్నయ్య పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల నియమావళి అమలు



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలంలో ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని సీఐ నాగరాజు రెడ్డి తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసిన నాలుగు చెక్ పోస్టులను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల తనిఖీ విషయంలో ఎవ్వరికీ మినహాయింపు లేదని, ప్రతీ వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆయన ఆదేశించారు. డబ్బు, మద్యం, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వస్తువులపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. రూ.50వేలకు మించి తీసుకెళ్లే నగదుకు తప్పనిసరిగా అవసరమైన పత్రాలు చూపించాలని కోరారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట టౌన్ ఎస్ఐ పీవీఎన్ రావు, మధు ప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



పోలింగ్ నిర్వహణలో ఎన్నికల నియమావళి పాటించాలి

- ఈఆర్ఓ అదనపు కలెక్టర్ రాంబాబు

నవతెలంగాణ-అశ్వారావుపేట





రామన్న అసెంబ్లీ ఎన్నికల విధి నిర్వహణలో పోలింగ్ సిబ్బంది ఎన్నికల సంఘం నియమావళిని కచ్చితంగా పాటించాలని, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకూ అధికారులు అందుబాటులో ఉండాలని అదనపు కలెక్టర్, అశ్వారావుపేట రిటర్నింగ్ ఆఫీసర్ డాక్టర్ పి. రాంబాబు అన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన పోలింగ్ సిబ్బంది మొదటి దఫా శిక్షణా తరగతులు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్న మౌలిక సదుపాయాలు, ప్రజలు ఓటును ఏ విధంగా వినియోగించుకోవాలని వివరించారు. ఎన్నికల అధికారులు ఓటర్లకు పూర్తిగా సహకరించి నూరు శాతం పోలింగ్ కోసం దృష్టి సాధించాలని చెప్పారు. వీధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ.ఆర్.ఓ, స్థానిక తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్,మండల నోడల్ ఆఫీసర్, ఎం.పి.డి.ఓ శ్రీనివాస్ రావు, పీవోలు, ఏ.పీ.వో లు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలు పట్టని పాలక ప్రభుత్వం

- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-దుమ్ముగూడెం



ఏజెన్సీ ప్రాంతంలో రైతాంగ సమస్యలు అటు పాలక ప్రభుత్వానికి గాని ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న పొదెం వీరయ్యకు గాని పట్టడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ఆరోపించారు. మంగళవారం రేగుబల్లి గ్రామంలో వర్షాలు లేక ఎండిపోయిన పత్తి చేలలు స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. పత్తి చేలు గత నెల రోజులుగా వర్షాలు లేక, తాలి పేరు ఎడమ ప్రధాన కాలువ నీళ్ల అందకపోవడం వలన పత్తి చేలు ఎండు ముఖం పట్టాయని ఆయన అన్నారు. ఈ ప్రాంత రైతులు భూములను కౌలుకు తీసుకుని సాగుచేస్తూ ఇప్పటివరకు ఒక్కో ఎకరానికి రూ. 30 వేల వరకు అప్పులు చేసి పెట్టుబడి పెట్టారన్నారు. అటు వానలు లేక ఇటు తాలిపేరు సాగునీరు అందక పత్తి కాయ మగ్గిపోవడంతో పాటు పూత రాలిపోతుంది అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యేలుగా కూంజ బోజ్జి, సున్నం రాజయ్య లు పనిచేసిన సమయంలో రైతాంగ సమస్యల పట్ల స్పందించడంతోపాటు తాలి పేరు ఎడమ ప్రధాన కాలువ చివరి భూములకు నీళ్ల ఇచ్చే వరకు జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ ల కు రైతుల పడుతున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకువెళ్లి సాగునీరు అందించే విధంగా కృషి చేసేవారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఈ ప్రాంత రైతుల సమస్యలు పట్టించుకోవటం లేదని, పోదేం వీరయ్య ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత దుమ్ముగూడెం మండలంలో ఏ గ్రామానికి వచ్చి రైతుల గురించి చర్చించిన చరిత్ర లేదని అన్నారు. రైతుల తరపున కార్మికుల తరపున వ్యవసాయ కార్మికుల తరపున పోరాటాలు చేసే వారే ఎమ్మెల్యేగా ఈ ప్రాంతంలో గెలవాలని రైతులు ఆశిస్తున్నారని అన్నారు. పంటలు ఎండిపోకుండా ఐటీడీఏ అధికారులు చర్యలు తీసుకోవాలని రేగిబల్లి దళిత రైతులు ఆవేదన చెందుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దామర్ల సోమరాజు, పడిదల కృష్ణంరాజు, వల్లెపోగు సురేష్, కాళ్ళ వెంకటేశ్వర్లు, పడిదల నరసింహారావు, రాంబాబు, శ్రీకాంత్, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అధిష్టానం ఆలోచించి నాకే సీటు కేటాయించాలి

- ఆత్మీయ సమావేశంలో బట్టా విజయ గాంధీ

నవతెలంగాణ-అశ్వాపురం

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరో మారు ఆలోచించి తనకే సీటు కేటాయించాలని ఎమ్మెల్యే సీటును ఆశించిన బట్టా విజయ్ గాంధీ వేడుకున్నారు. మంగళవారం మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో గల కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టిక్కెట్ కేటాయింపులో పార్టీ అధిష్టానం కార్యకర్తలు, నాయకుల అభిప్రాయ సేకరణ చేపట్టకుండా ఏకపక్షంగా టిక్కెట్ కేటాయింపులు చేపట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను పార్టీ కోసం పార్టీ ఎదుగుదల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యకర్తలు, నాయకులు తన అభ్యర్థిత్వాన్ని బలంగా కోరుకుంటున్నారని పార్టీ మరో మారు ఆలోచన చేపట్టి తనకు అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి భిక్షమయ్య, బేతం రామకృష్ణ, వెంకటరమణ, రాఘవులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జిగా కోనేరు చిన్ని

నవతెలంగాణ-మణుగూరు



పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్ ఎన్నికల ఇన్చార్జిగా కోనేరు చిన్ని నియమితులైన సందర్భంగా మంగళవారం విప్ రేగా కాంతారావుని చిన్ని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ప్రత్యేక సమావేశమై పలు అంశాలపై చర్చించినట్లు, ఎన్నికల ప్రచారం, సీఎం కేసీఆర్ అభివృద్ధి కార్యక్రమాలు, కేసీఆర్ భరోసా (మ్యానిఫెస్టో) పై ప్రత్యేకంగా చర్చించారు. గడపగడకు సీఎం కేసీఆర్ అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని ఈ సందర్భంగా చర్చించారు. సమావేశం అనంతరం రేగా చిన్నిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



జన్మదిన వేడుకల సందర్భంగా బియ్యం వితరణ

నవతెలంగాణ-మణుగూరు

అమన్, మహీన్ జన్మదిన వేడుకల సందర్భంగా బాల వెలుగు పాఠశాలకు క్వింటా బియ్యం వితరణ చేశారు. మంగళవారం ఔధార్యం చాటుకున్న తల్లిదండ్రులు జానీ షబానా సింగరేణి కాలనీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా పీకే ఓసి సెక్షన్ -2 రిలే -సిలో డంపర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న షేక్ మహబూబ్ జానీ షబానా దంపతుల కుమారుడు అమన్ మహీన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి సభ్యులు నాసర్ పాషా మాట్లాడుతూ జానీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వాళ్ల ఇంట్లో ఏ శు భకార్యం జరిగిన ఏదో ఒక సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా చేసుకోవటం అభినందనీయమని జానీ కుటుంబ సభ్యులను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో యాకూబ్ అలీ, ముస్తఫా, ఖాజా మొహినుద్దీన్, సలీమా, షమీనా, మెహరున్నీసా, బాల వెలుగు పాఠశాల నిర్వాహకులు బి జగన్మోహన్ రెడ్డి, సుహాసినీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

అందరి సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం

- బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం

నవతెలంగాణ-మణుగూరు



అందరి సంక్షేమం సీఎం కేసీఆర్ లక్ష్యమని బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శనగర్ ఏరియాలో సుమారు 40 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి రేగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఎజెండానే బీఆర్ఎస్ ఎజెండా అని, పేదల అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం పతరిపించే నాయకుడు సీఎం కేసీఆర్ అని ఆయన అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమ పథకాలు అందే విధంగా రూపకల్పన చేసి ఆచరణలో అమలు చేసిన ఏకైక రాష్ట్రాలు తెలంగాణ అన్నారు. రెండేళ్ల కరోనా మహమ్మారి పీడించినా రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలను నిలుపుదల చేయకుండా అమలు చేసిన ప్రభుత్వం మన తెలంగాణ ఒకటేనని వెల్లడించారు. కరోనాకాలంలో కనపడని కొందరు నాయకులు ఎన్నికలు వచ్చేసరికి అధికారం కోసం పాకులాడుతున్నారని విమర్శించారు.

పంచాయతీ భవనం త్వరితగతిన పూర్తి చేయాలి

నవతెలంగాణ-అశ్వారావుపేట



మేజర్ పంచాయతీ అయిన అశ్వారావుపేటలో నిర్మిస్తున్న పంచాయతీ కార్యాలయం భవనం నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని డీఆర్‌డీఏ అదనపు పీఓ నల్లబోతుల రవి, ఈఓ హరిక్రిష్ణకు ఆదేశించారు. ఆయన మంగళవారం అశ్వారావుపేటకు ఆకస్మికంగా వచ్చి పంచాయతీ నర్సరీని సందర్శించారు. అనంతరం కార్యాలయంలోని పంచాయతీ పరిపాలనా పరం అయిన ఏడు రిజిష్టర్‌లను తనిఖీ చేసారు. అక్కడ నుండి నూతనంగా నిర్మిస్తున్న నూతన భవనం నిర్మాణం పనులను పరిశీలించారు. ఆయన వెంట ఈజీఎస్ ఏపీఓ నరేష్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

2న జనరల్ బాడీ సమావేశం

నవతెలంగాణ-మణుగూరు



నవంబర్ 2న మణుగూరు ఏరియా నందు నిర్వహించే టీబీజీకేఎస్ జనరల్ బాడీ సమావేశంను జయప్రదం చేయాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వూకంటి ప్రభాకర రావు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయా గనుల డిపార్ట్ మెంట్‌లలో కార్మికులను స్వయంగా కలసి ఆహ్వానం అందించారు. గురువారం సాయంత్రం 5 గంటలకు పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు, సింగరేణి ఎన్నికల్లో బీఆర్‌యస్ అభ్యర్థులను, టిబిజికెయస్ సంఘాన్ని అఖండ మెజారిటీతో గెలిపించే విధంగా టిబిజికెయస్ కేంద్ర నాయకత్వం వెంకట్రావు, రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్య, దిశ నిర్దేశం చేయనున్నారని తెలిపారు. ఎమ్మెల్యే రేగా కాంతారావు, మహబుబాద్ ఎంపీ మాలోత్ కవిత విశిష్ట అతిథులుగా హాజరు కానున్న సమావేశానికి ఏరియా టీబీజీకేఎస్ నాయకులు, శ్రేణులు, బీఆర్‌యస్ అభిమానులు సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవుఫ్, నాయకులు వీర భద్రయ్య, కాపా శివాజి, యస్‌వియస్ యన్ వర్మ, సిహెచ్ వెంకటేశ్వర రెడ్డి, బానోత్ కృష్ణ, అశోక్, అన్ని గనుల డిపార్ట్ మెంట్‌ల ఫిట్ సెక్రటరీలు, ఫిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పటేల్ జయంతిని పురస్కరించుకొని ఏక్తా దివస్ వేడుకలు

నవతెలంగాణ-పినపాక



పినపాక మండలంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అటవీశాఖ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. సిబ్బందితో కవాతు నిర్వహించి కార్యాలయం ఆవరణలో ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను పరిరక్షించడానికి నాకు నేనుగా అంకితమవుతూ నా తోటి దేశ వాసుల్లో ఈ సందేశాన్ని వ్యాప్తి చేయడానికి కూడా శాయశక్తులా కృషి చేస్తానని, సత్యనిష్టతో నేను ప్రమాణం చేస్తున్నాను.ఐక్యత సర్దార్ వల్లభాయ్‌పటేల్ దార్శనీయత, చర్యల ద్వారా సాకారం అయింది. నా దేశ అంతర్గత భద్రతను కాపాడడానికి నా స్వంత తోడ్పాటును అందించాలని కూడా నేను సత్యనిష్టతో తీర్మానిస్తున్నానను అని ప్రతిజ్ఞ చేయించారు. పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం : ప్రతాప్

నవతెలంగాణ-ఇల్లందు

నియోజకవర్గంలో ఏళ్ల పైబడి పరిష్కారం కానీ ప్రధాన సమస్యలు నెరవేరని ఎమ్మెల్యే హరిప్రియ ఇచ్చిన హామీలు ఉన్నాయని బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ బాదావత్ ప్రతాప్ అన్నారు. సుభాష్ నగర్‌లోని స్థానిక కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇల్లందుకు ప్యాసింజర్ రైలు పునరుద్ధరణ జరగలేదన్నారు. బస్ డిపో ఏర్పాటు అలంకరణ ప్రయమేనని చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అందని ఆర్టీసీ సౌకర్యంగా మిగిలిందన్నారు. తదితర సమస్యలను తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లేతాకుల కాంతారావు, చిప్పలపల్లి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కుమార్, పట్టణ నాయకులు షేక్ అల్లా బకాష్, చరణ్ సందీప్, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
ఖమ్మం
11
బుధవారం | నవంబర్ 01 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాలో కాంగ్రెస్ పార్టీ నుండి 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరినట్లు మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ప్రకటించారు. వైరా బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ కారేపల్లి మండలంలో మంగళవారం పర్యటించారు. ఈపర్యటనలో భాగంగా భాగ్యనగర్‌తండాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాల వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. అంతకు ముందు మాధారంలో డోలమైట్ మైన్స్ ఉద్యోగి మంకెన సైదయ్య పదవీ విరమణ కార్యక్రమానికి హాజరై ఉద్యోగిని సన్మానించారు. గుంపెళ్ళగూడెం, పేరుపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఉసిరికాయలపల్లిలో వివాహ ప్రధానం వేడుకలో పాల్గొని వధువును ఆశీర్వదించారు. ఈకార్యక్రమాలలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, రైతు బంధు జిల్లా సభ్యులు ఉన్నం వీరేందర్, ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివసరావు, సర్పంచ్‌లు ఇస్లావత్ సుజాతబన్సీలాల్, గుగులోత్ సక్రు, బీఆర్ఎస్ నాయకులు హన్మకొండ రమేష్, ఎస్‌కె.గౌసుద్దీన్, ఎస్‌కె.గౌసుపాషా, అడపా పుల్లారావు, జర్పుల రమేష్, వాంకుడోత్ సక్రు తదితరులు పాల్గొన్నారు.



ప్రభాకరరెడ్డిపై దాడి హేయమైన చర్య

నవతెలంగాణ-సత్తుపల్లి

దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకరరెడ్డిపై కాంగ్రెస్ గూండాలు దాడిచేయడం అత్యంత హేయమైన చర్యని సత్తుపల్లి బీఆర్ఎస్ నాయకులు, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మెన్ కూసంపూడి మహేశ్, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య అన్నారు. మంగళవారం విద్యానగర్ రోడ్డులోని బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. ఈ దాడిని తెలంగాణ సమాజం తీవ్రంగా ఖండించాలన్నారు. మనమంతా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామన్నారు. హత్యా రాజకీయాలతో ప్రజలను భయభ్రాంతులను చేసి అధికారంలోకి రావాలనుకుంటే అది పొరపాటే అవుతుందన్నారు. ఈ రకంగా దాడులకు పాల్పడి తెలంగాణను రక్తసిక్తం చేయాలనే కుట్రకు కాంగ్రెస్ తెరలేపిందని ఈ దాడిని బట్టి అర్థమవుతుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కె రఫీ, మల్లూరు అంకమరాజు, బీఆర్ఎస్ నియోజకవర్గ రాజకీయ సమన్వయకర్త గాదె నరసింహారెడ్డి, కౌన్సిలర్లు గుండ్ర రాఘవేంద్ర, నాయకులు నడ్డి ఆనందరావు, మేకల నరసింహారావు, ఎండీ అబ్దుల్లా, నరుకుళ్ల శ్రీనివాసరావు, మరికంటి శ్రీను, బెల్లంకొండ రాము, జొన్నలగడ్డ శ్రీను పాల్గొన్నారు.



రాష్ట్ర విద్యా ప్రమాణాల పరిశీలన పరీక్ష

- 3న స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే

-ఎస్సీఈఆర్టీ జిల్లాలో 854 పాఠశాలల ఎంపిక

నవతెలంగాణ-ఖమ్మం

విద్యా ప్రమాణాలు భాషా గణిత నైపుణ్యాల స్థాయిని నిర్ధారించేందుకు ఎస్సీఈఆర్టీ వారి ఆధ్వర్యంలో స్టేట్ ఎడ్యుకేషనల్ సర్వే జిల్లాలో ఈనెల 3 తేదీన నిర్వహించనున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ తెలిపారు. జిల్లాలోని 854 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదివే 3వ తరగతి 6వ తరగతి, 9వ తరగతిలకు చెందిన 20వేల మంది విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించనున్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలలో మూడు ఆరు 9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఇప్పటికే ఐదు సాధన పరీక్షలను నిర్వహించారు. ఈనెల 2న చివరి సాధన పరీక్షలు నిర్వహించి ఫైనల్ పరీక్షను ఈనెల 3న ఎంపిక చేసిన పాఠశాలల్లో నిర్వహించి సర్వే కార్యక్రమం పూర్తి చేయునున్నారు.మండల స్థాయిలో ఈ ప్రక్రియను నిర్వహించి పరీక్షించేందుకు 44 మంది బ్లాక్ స్థాయి సమన్వయకర్తలుగా మండల విద్యాధికారులను మండల నోడల్ అధికారులను కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులను గుర్తించి జిల్లా స్థాయిలో వారికి శిక్షణ నీయటం జరిగిందన్నారు .సాధన పరీక్ష నిర్వహణకు నియమించబడిన 944 మంది మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు బుధవారం మండల స్థాయిలో శిక్షణ ఇవ్వనున్నారు .ఎస్సీఈఆర్టీ నిపుణులు రూపొందించిన ప్రశ్న పత్రాలు జిల్లాకు చేరుకున్నాయి. ఫలితాలను ఐఎస్ఎంఎస్ పోర్టల్ లో నమోదు చేసి వాటి ఆధారంగా బోధన అభ్యసన ప్రక్రియలు మార్పులు చేసి విద్యార్థులకు మరింత మెరుగైన విద్య అందే విధంగా ప్రణాళికలు రచించనున్నారు. ఈ పరీక్ష ఆధారంగా విద్యార్థుల స్థాయిని మండలం యూనిట్‌గా నిర్ధారించగలగడం వలన సూక్ష్మస్థాయిలో మండల స్థాయిలోని అవసరాలకు అనుగుణంగా బోధనా వ్యూహాలను మార్చుకొని మంచి ఫలితాలను సాధించే అవకాశం ఉన్నందున ఈ పరీక్షను పకడ్బందీగా నిర్వహించే ప్రక్రియలో విద్యావ్యవస్థలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ- ఖమ్మం



స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మంగళవారం ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థులకు ఓటుహక్కుపై చైతన్యం కల్గించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కని అన్నారు. ఓటు విలువైన ఆయుధమని, విలువైన ఓటును ప్రలోభాలకు గురై అమ్ముకోవద్దని, ఈ దిశగా చర్చ జరగాలని, కుటుంబీకులు, గ్రామస్థుల్లో అవగాహన కల్పించి, చైతన్యం తెచ్చే బాధ్యత యువతపై ఉందని అన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు పనిచేసే ప్రజా ప్రభుత్వమే ప్రజాస్వామ్యమని ఆయన తెలిపారు. ఓటు హక్కు విషయంలో దేశంలోని ప్రతి ఒక్కరు సమానమని, అందరికి ఒకే ఓటు ఉంటుందని, అందరికి సమాన స్వేచ్ఛ, హక్కులు రాజ్యాంగం ప్రకారం ఉంటాయని ఆయన అన్నారు. ఓటరు జాబితాలో ఓటు ఉందా లేదా ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా తెలుసుకోవాలని, ఓటు ఏ పోలింగ్ కేంద్రం, ఏ ప్రాంతంలోవుందో తెలుసుకోవాలని, తమదే కాక, తమ సంబంధికుల ఓట్ల విషయమై విచారణ చేయాలన్నారు. ఓటర్ జాబితాలో పేరు ఉండి, ఎపిక్ కార్డు రానివారు, వారి గుర్తింపు ధ్రువీకరణ చూపి ఓటు వేయవచ్చున్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాల ప్రభావం లేకుండా, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో యువత పాలుపంచుకోవాలన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాలు ఏవైనా దష్టికి వస్తే సి విజిల్ యాప్ ద్వారా అధికారుల దృష్టికి తేవాలన్నారు. సి విజిల్ యాప్ ద్వారా చేసే ఫిర్యాదులో ఫిర్యాదుదారు ఫోన్ నెంబర్, వివరాలు లేకుండా ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఫిర్యాదుకు 20 నిమిషాల్లో అధికారులు చేరుకొని చర్యలు తీసుకుంటారని, 100 నిమిషాల్లో చర్యలు చేపట్టకపోతే, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేరుకుంటుందని, సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదుకు అధికారులు జవాబుదారీతనం వహిస్తారని ఆయన అన్నారు. యువత ఓటు తప్పనిసరిగా వేయాలని, ఓటు వేసే సామాజిక బాధ్యతను ఎప్పటికి మరువకూడదని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి కె.శ్రీరామ్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ సరిత, డాక్టర్ సదానందం, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.కిరణ్ కుమార్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్.కిరణ్ కుమార్, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- ఖమ్మం



ఖమ్మం నగరంలోని ట్యాంక్ బండ్ రోడ్డులో ఒయాసిస్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు డాక్టర్ కెవి కృష్ణారావు, డాక్టర్ గోపగాని శంకర్రావు, గుంతేటి వీరభద్రం కోరారు. మంగళవారం ఖమ్మంలోని సమావేశంలో జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు, మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భట్టి విక్రమార్క, పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ హాజరవుతారని, తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చిందని, కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అధికారంలోకి తీసుకురావడం కోసం ఈ సభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు అర్వపల్లి విద్యాసాగర్, భూక్యా రాంబాబు నాయక్, దొడ్డా శ్రీనివాసరెడ్డి, షేక్ మస్తాన్, తురాబ్, మేకల రామారావు, బచ్చల పద్మాచారి, దాసరి శ్రీనివాస్, కామా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



పీఓ, ఏపీఓల శిక్షణను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

పాలేరు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న పీఓ, ఏపీఓలకు ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణను కలెక్టర్ గౌతమ్ మంగళవారం పరిశీలించారు. శిక్షణ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా దాని ఫలితాలు చాలా తీవ్రంగా ఉంటాయన్నారు. పీఓ, ఏపీఓలు ఈవీఎంలపై పూర్తి అవగాహనతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఓ రాజేశ్వరీ, తహసీల్దార్ రామకృష్ణ, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్ రావడం పట్ల హర్షం

నవతెలంగాణ-ఖమ్మం

మాజీ సీఎం చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరుతో జైలు నుండి ఆయన విడుదలైన సందర్భంగా తెలంగాణ రవాణా శాఖ మంత్రి, ఖమ్మం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలం పాటు విలువలతో కూడిన రాజకీయాలు చేసిన వ్యక్తి చంద్రబాబు అని పేర్కొన్నారు. చంద్రబాబును కుట్రలో భాగంగా అరెస్ట్ చేశారని, ఆ కుట్రలను తిప్పికొట్టి వారు చేస్తున్న న్యాయపోరాటంలో అంతిమంగా న్యాయం విజయం సాధిస్తుందని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

ఖమ్మం: నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ ఆధ్వర్యంలో ఆంధ్ర మాజీ సీఎం టిడిపి జాతీయ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరైన సందర్భంగా కార్యాలయంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి, మహిళల చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు చంద్రబాబుపై అభిమానంతో హాజరై ఆటపాటలతో భారీ ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ సర్కిల్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

బోనకల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం బెయిల్‌పై విడుదలైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు సాదినేని హనుమంతరావు, మైనేని రవికుమార్ మండల నాయకులు సండ్ర ప్రసాద్, బానోతు శివాల నాయక్, మరీదు బరకయ్య పాల్గొన్నారు.

నేలకొండపల్లి : చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు కావడం పట్ల నేలకొండపల్లి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సాయంత్రం స్థానిక శ్రీ పొట్టి శ్రీరాములు సెంటర్లో సంబరాలు చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, కార్యదర్శి నల్లమాసు మల్లయ్య, నాయకులు సూరపనేని రామకృష్ణ, పావులూరి వెంకటేశ్వరరావు, తలసీల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైరా: నియోజకవర్గ కేంద్రంలో టిడిపి కార్యాలయం ఎదుట భారీగా బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ కిలారి సురేందర్, మన్నెపల్లి ప్రదీప్, మోతుకూరి వెంకటేశ్వరరావు, సూర్యదేవర వెంకటకృష్ణారావు, జనార్దన్, మేదరమెట్ల పూర్ణచంద్రరావు, కోట దాసు, చావా కాంతారావు, బోడేపూడి మురళి, అప్పారావు, నామ ఆనంద్ పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండల తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో మంగళవారం నాయకులు,కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. టపాసులు పేల్చి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, రాజుపాలెం ఎంపీటీసీ దోమందుల సామేలు, అయ్యవారి గూడెం సర్పంచ్ గోసు రామారావు, నాయకులు జవ్వాజి భాస్కరరావు, గూడూరు వెంకటేశ్వరరెడ్డి, వేముల వెంకటేశ్వరరావు, గురిజాల సత్యనారాయణ, వీరమాచినేని వెంకట కృష్ణారావు, పిన్న బోయిన రాజా, వంకాయల పాటి జగన్, శీలం నాగిరెడ్డి, యరమల కిషోర్ రెడ్డి, చాట్ల బాబురావు, బొగ్గుల సత్యనారాయణ రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందుకు విచ్చేస్తున్న
కేసీఆర్‌కు స్వాగతం, సుస్వాగతం



ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లు పరిశీలన

- 80 వేల మందితో బహిరంగ సభ

నవతెలంగాణ-కల్లూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ బుధవారం కల్లూరు రానున్నారు. ఈ సందర్భంగా జరిగే ప్రజా ఆశీర్వాద సభకు సంబంధించి ఏర్పాట్లను రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథరెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యులు, అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య మంగళవారం పరిశీలించారు. సభా ప్రాంగణం మొత్తం కలయ తిరిగి స్టేజి ఏర్పాటు, ప్రెస్ గ్యాలరీ, సభకు వచ్చన ప్రజలు కూర్చోవడం కోసం ఏర్పాటు చేసిన షామియానాలు కుర్చీలు అన్ని పరిశీలించారు. ఐదు మండలాల నుండి సుమారు 80వేల మంది ఈ సభకు హాజరవుతారని అంచనా వేశారు. ఆ విధంగా ఐదు మండలాల్లోని కార్యకర్తలకు నాయకులకు దిశ నిర్దేశం చేశారు. మధ్యాహ్నం ఒంటిగంట కల్లా సభా ప్రాంగణానికి చేరుకోవాలని సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా గ్రామాలకు చెందిన నాయకులు దేనిని, ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కార్యకర్త శ్రమించి ముఖ్యమంత్రి సభ జయప్రదం చేయాలని, ఇదే సండ్ర గెలుపుకు నిదర్శనం అని నిరూపించాలని కార్యకర్తలను కోరారు. నాలుగోసారి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలుపు ఎవరూ ఆపలేరని కార్యకర్తలు స్పష్టం చేస్తున్నారు. ఏర్పాట్లు గురించి బండి పార్థసారథరెడ్డి ఎమ్మెల్యేని, నాయకుల్ని అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, ఎంపీపీ బీరవల్లి రఘు, టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు పాలెపు రామారావు, కీసర వెంకటేశ్వర్‌రెడ్డి, రైతు సమితి మండల కన్వీనర్ లక్కినేని రఘు, కొరకొప్పు ప్రసాద్, పెడకంటి రామకృష్ణ, సి హెచ్.కిరణ్, మేకల కృష్ణ తదితరులు కార్యకర్తలు ఉన్నారు.

హరిప్రియ గెలవడం, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం

- ఎంపీ రవిచంద్ర

నవతెలంగాణ-ఇల్లందు

నేడు బీఆర్ఎస్ "ప్రజా ఆశీర్వాద సభ"లో ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు సందేశమిచ్చేందుకు విచ్చేస్తున్న పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రశేఖర రావును హృదయపూర్వకంగా స్వాగిస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జిగా వ్యవహరిస్తున్న ఎంపీ రవిచంద్ర ఇల్లందులో జరిగే "ప్రజా ఆశీర్వాద సభ" నిర్వహణ, ఏర్పాట్లను స్వయంగా దగ్గరుండి చూసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన ఇల్లందు శివారులోని మోదుగుల గూడెం (బొజ్జాయిగూడెం) సభాస్థలి వద్ద విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి ప్రధాత, ప్రియతమ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను దగ్గర నుంచి చూసేందుకు, అద్భుతమైన ఆయన ప్రసంగాన్ని వినేందుకు గాను అన్ని వర్గాల ప్రజలు ఆసక్తితో ఉన్నారన్నారు. ఈ దృష్ట్యా సభకు ఇల్లందు నియోజకవర్గానికి చెందిన సుమారు 80,000 మంది స్వచ్ఛంధంగా హాజరవుతాని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఇల్లందు నియోజకవర్గాన్ని రూ.1850కోట్లతో అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసిన హరిప్రియ భారీ ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు. బీఆర్ఎస్ 90కి పైగా అసెంబ్లీ సీట్లలో విజయం సాధించడం, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు.





ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేయాలి : హరిప్రియ

నేడు ఇల్లందులో జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేయాలని ఎమ్మెల్యే హరిప్రియ హరి సింగ్ నాయక్ నియోజకవర్గ ప్రజలను కోరారు. స్వరాష్ట్ర సాధకుడుగా, గులాబీ దళపతి, బంగారు తెలంగాణ నిర్మాతగా సీఎం గొప్ప విజయాలు సాధించారని అన్నారు. వారి కృషితోటే ఇల్లందులో సుమారు రూ.2000 కోట్లతో అభివృద్ధి పనులు చేయగలిగామన్నారు. నేడు బుధవారం మధ్యాహ్నం 02:00 గంటలకు మోదుగుల గూడెంలో జరగనున్న ఇల్లందు నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభను నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.



సీపీఐ(ఎం) సీనియర్ సభ్యులు శంకర్ మృతి

- నివాళులర్పించిన బండి రమేష్

నవతెలంగాణ- ఖమ్మంరూరల్

మండలంలోని ఆరెకోడు గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ సభ్యులు అరేంపుల శంకర్ (45) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. శంకర్ మృతదేహాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ సందర్శించి ఎర్రజెండా కప్పి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడారు. శంకర్ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని బండి హామీనిచ్చారు. మృతునికి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం భార్య కూడా మరణించారు. శంకర్ మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించిన వారిలో ఖమ్మంరూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, నాయకులు తమ్మినేని కోటేశ్వరరావు, సిలివేరు బాబు, సిలివేరు కృష్ణ, సూదగాని దాసయ్య, వీరభద్రం, రామారావు, సంగయ్య తదితరులు నివాళులర్పించారు.



ఒక్క అవకాశం ఇవ్వండి

- బీఆర్ఎస్ మధిర అభ్యర్థి లింగాల కమల్ రాజు

నవ తెలంగాణ- చింతకాని

మధిర ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తానని మధిర నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని లచ్చగూడెం, ప్రొద్దుటూరు గ్రామాల్లో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలు సజావుగా ప్రజలకు అందుతాయని అన్నారు. తనకు ఒక అవకాశం ఇవ్వాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసుకుంటాను అని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, లచ్చగూడెం గ్రామ సర్పంచ్ గురజాల ఝాన్సీ, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యులు మంకెన రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నా రాజకీయ ప్రస్థానం మొదలైంది టీడీపీ దేవాలయంలోనే...!.

- నా విజయంలో మీరు భాగస్వాములు కావాలి
- మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ- ఖమ్మం

'నా రాజకీయ ప్రస్థానం మొదలైన టిడిపి దేవాలయంలో' అని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ రావడంతో తుమ్మల నాగేశ్వరరావు మొదటిసారిగా ఖమ్మం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో అడుగుపెట్టారు. ర్యాలీ ముగింపులో తుమ్మలను టీడీపి నేతలు ఆహ్వానించారు. తొలుత తుమ్మల నాగేశ్వరరావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయ వరమిస్తే, చంద్రబాబు పెంపకంలో నిబద్ధత క్రమశిక్షణగా ఎదిగామన్నారు. చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ వచ్చిన సంతోషం మీతో పంచుకోవాలని వచ్చా అని అన్నారు. నిజాయితీ పట్టుదల గల వ్యక్తులు గల తెలుగుదేశం నా విజయంలో మీరు భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ రావడంతో తెలుగుదేశం శ్రేణులు ర్యాలీ, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

పొత్తులు కుదరని పక్షంలో అశ్వారావుపేట బరిలో సీపీఐ(ఎం)

- జిల్లా కార్యదర్శి కనకయ్య

నవతెలంగాణ-ములకలపల్లి

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులకు సంబంధించి ఇప్పటి వరకు జరుతున్న చర్చలు విఫలమై పొత్తులు కుదరకపోతే ఖచ్చితంగా అశ్వారావుపేట బరిలో సీపీఐ(ఎం) ఉంటుందని జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య స్పష్టం చేశారు. మంగళవారం ములకలపల్లి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల సీట్లు సర్దుబాటు కోసం కాంగ్రెస్ పార్టీ అదినాయకత్వంతో సీపీఐ(ఎం) చర్చలు జరుగుతున్నాయని పొత్తు కుదరక పోతే పార్టీ పోటీలో ఉంటుందని తెలిపారు. నియో జకవర్గ వ్యాప్తంగా ఇక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరంగా ఆందోళన పోరాటాలు సీపీఐ(ఎం) నిర్వహించిందన్నారు. అనేక ప్రజా సమస్యలు పరిష్కారానికి, నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ పోరాటాల సమయంలో అనేక మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు జైలు జీవితం గడిపారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గిరిజనులకు పోడు భూములకు పట్టాలు రావడంలో సీపీఐ(ఎం) పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు వూకంటి రవికుమార్, గోపగాని లక్ష్మీ, నరసయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.



ఈవీఎం గోదాం నిర్మాణ పనులు తనిఖీ

నవతెలంగాణ-ఖమ్మం

నూతన కలెక్టరేట్ ప్రాంగణంలో రూ.2.78 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇవిఎం గౌడౌన్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఇవిఎం గౌడౌన్ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా పనుల్లో వేగం పెంచాలన్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో హాళ్లను పరిశీలించి, ఇవిఎంలకు సరిపోను ఉన్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, ఫ్లోరింగ్, కలరింగ్ పనులు చేయాల్సి ఉందన్నారు. మొదటి అంతస్తులో పనులను పరిశీలించి, అన్ని కిటికీలు, వెంటిలేటర్లకు ఉంచిన ప్రదేశాలు మూసివేయాలన్నారు. భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. గోడౌన్ ముందు, వాహనాల కదలికల మేరకు స్థలం ఉంచి, ప్రహారి గోడ ఏర్పాటుకు, అప్రోచ్ రోడ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. లేబర్ పెంచాలని, పనులు వేగవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, రోడ్లు, భవనాల శాఖ ఏఈఈ విశ్వనాథ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ప్రత్యర్థిగా వ్యవహరిస్తున్నారు

= గవర్నర్ రవికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో


తమిళనాడు పిటిషన్



న్యూఢిల్లీ : అసెంబ్లీ ఆమోదించిన కీలకమైన బిల్లులను పరిశీలించి, ఆమోదించడంలో విఫలమై.. రోజువారీ పాలనకు ఆటంకం కలిగిస్తూ 'రాజ్యాంగ ప్రతిష్టంభన' సృష్టించినందుకు గవర్నర్ ఆర్ఎన్ రవిపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేసింది. చట్టబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వానికి 'రాజకీయ ప్రత్యర్థి'గా గవర్నర్ రవి తనను తాను వ్యక్తం చేసుకుంటున్నారని పిటీషన్‌లో తమిళనాడు ప్రభుత్వం పేర్కొంది. 'రిమిషన్ ఉత్తర్వులు, రోజువారీ ఫైళ్లు, అపాయింట్‌మెంట్ ఉత్తర్వులు, నియామక ఉత్తర్వులను ఆమోదించడం, అసెంబ్లీ ఆమోదించిన బిల్లులుపై సంతకాలు చేయకపోవడం, అవినీతికి పాల్పడిన మంత్రులు, ఎమ్మెల్యేలపై సిబిఐ విచారణకు అనుమతించకపోవడం మొత్తం పరిపాలను స్థంభింపజేస్తోంది. రాష్ట్ర పరిపాలనకు సహకరించకుండా విరోధి వైఖరిని సృష్టిస్తోంది' అని తమిళనాడు ప్రభుత్వం తన పిటీషన్‌లో పేర్కొంది. తమిళనాడు ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు పి. విల్సన్, శబరీష్ సుబ్రమణియన్ ఈ పిటీషన్‌ను సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. రాజ్యాంగ ఆదేశాలను పాటించడంలో గవర్నర్ నిర్లక్ష్యం, ఆలస్యం, వైఫల్యాన్ని చట్టవిరుద్ధంగాను, ఏకపక్షంగాను ప్రకటించాలని తమిళనాడు ప్రభుత్వం తన పిటీషన్‌లో విజ్ఞప్తి చేసింది. గవర్నర్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు, ప్రభుత్వ ఉత్తర్వులను ఆమోదించడానికి వ్యవధి లేదా సమయ పరిమితిని నిర్ణయించాలని కూడా తమిళనాడు ప్రభుత్వం కోరింది. ఖైదీల కారుణ్య విడుదలకు కూడా గవర్నర్ ఆమోదం ఇవ్వడానికి జాప్యం చేస్తున్నారని తెలిపింది. తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎన్‌పిఎస్‌సి) ఛైర్మన్, సభ్యుల నియామకం కోసం ప్రభుత్వం చేసిన దరఖాస్తులు కూడా గవర్నర్ వద్ద ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని పిటీషన్‌లో గుర్తు చేసింది. దీంతో టిఎన్‌పిఎస్‌సి కేవలం నలుగురు సభ్యులు, ఛైర్మన్ లేకుండా పనిచేస్తుందని తమిళనాడు ప్రభుత్వం తెలిపింది.

ఉమర్ ఖలీద్ పిటీషన్‌పై స్పందించండి

కేంద్రానికి సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ : చట్ట వ్యతిరేక కార్యక్రమాలు (నిరోధక) చట్టంలోని వివిధ నిబంధనలను సవాల్ చేస్తూ జెఎన్‌యు మాజీ విద్యార్థి ఉమర్ ఖలీద్ వేసిన పిటీషన్‌పై స్పందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంగళవారం సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ పిటీషన్‌ను ఇలాంటి ఇతర పిటీషన్లతో కలిపి నవంబర్ 22న విచారిస్తామని జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేల ఎం. త్రివేదిలతో కూడిన ధర్మాసనం తెలిపింది. అలాగే ఫిబ్రవరి 2020 ఢిల్లీ అల్లర్లకు సంబంధించి ఉపా చట్టం కింద నమోదైన కేసులో బెయిల్ కోరుతూ ఉమర్ ఖలీద్ వేసిన పిటీషన్‌ను కూడా అదే రోజు విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. 2020 ఢిల్లీ అల్లర్లలో 53 మంది మరణించగా, 700 మందికి పైగా గాయపడ్డారు. ఈ అల్లర్లపై ఉమర్ ఖలీద్‌తో సహా షర్జీల్ ఇమామ్, ఇంకా అనేక మందిపై ఉపా చట్టం కింద కేసు నమోదు చేశారు. సెప్టెంబరు 2020లో ఖలీద్‌ను అరెస్టు చేశారు.

కీలక రంగాల మందగమనం

న్యూఢిల్లీ : ఎనిమిది ప్రధాన మౌలిక వసతుల రంగాల ఉత్పత్తిలో మందగమనం చోటు చేసుకుంది. ప్రస్తుత ఏడాది సెప్టెంబర్‌లో వీటి పెరుగుదల 8.1 శాతానికి పరిమితమై.. నాలుగు నెలల కనిష్ట స్థాయి వద్ద నమోదయ్యింది. గతేడాది ఇదే నెలలో 8.3 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ముఖ్యంగా రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, సిమెంట్, విద్యుత్ రంగాలు స్తబ్దతను చవి చూశాయని మంగళవారం కేంద్ర ప్రభుత్వ గణంకాలు వెల్లడించాయి. ముడి చమురు ఉత్పత్తి 0.4 శాతానికి తగ్గింది. గతేడాది ఇదే నెలలో 2.3 శాతం వృద్ధి చోటు చేసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన కాలంలో కీలక రంగాల ఉత్పత్తి 7.8 శాతానికి పడిపోయింది. గతేడాది ఇదే కాలంలో 9.8 శాతం వృద్ధిచోటు చేసుకుంది.

గాజాకు ఆహారాన్ని పంపించిన బ్రెజిల్ సామాజిక ఉద్యమం

బ్రసీలియా : ఇజ్రాయిల్ ఆంక్షలతో, దాడులతో ఉక్కిరిబిక్కిరవుతున్న గాజా ప్రజలకు రెండు టన్నుల ఆహారాన్ని బ్రెజిల్‌లోనే అతిపెద్ద సామాజిక ఉద్యమమైన ది ల్యాండ్‌లెస్ రూరల్ వర్కర్స్ మూవ్‌మెంట్ (ఎంఎస్‌టీ) పంపించింది. ఇంకా మరింత సాయాన్ని పంపాలని భావిస్తున్నట్టు ప్రకటించింది. మొదటి విడత సాయం సోమవారం బయలుదేరింది. వ్యవసాయ సంస్కరణలకు కేటాయించిన ఎంఎస్‌టీ ఏరియాలపై ఆధారపడి జీవించే కుటుంబాలు ఉత్పత్తి చేసిన బియ్యం, మొక్కజొన్న పిండి, పాలును తీసుకుని బ్రెజిల్ వైమానిక దళానికి చెందిన విమానం గాజా వెళ్ళింది. ఈ మూవ్‌మెంట్ అందచేస్తున్న ఇతర సరఫరాలు కూడా ఇప్పటికే అందుబాటులో వున్నాయి. ఈ సరుకును తీసుకెళ్ళడానికి ముందుకొచ్చే విమానాల కోసం ఎదురుచూస్తున్నాయి. వంద టన్నుల వరకు సాయాన్ని పంపాలన్నది లక్ష్యంగా వుందని ఎంఎస్‌టిజాతీయ నాయకత్వ సభ్యుడు కేసియా బెచారా చెప్పారు. దేశవ్యాప్తంగా గల ఎంఎస్‌టి కుటుంబాలు ఈ సంఘీభావ చర్యలో పాలుపంచుకున్నాయి. భూమి లేని ఈ నిరుపేద కుటుంబాలన్నీ పాలస్తీనియన్ల పోరాటానికి, గాజా ప్రజలకు సంఘీభావం తెలిపేందుకు సమీకృతమయ్యాయి. ఆహారాన్ని విరాళంగా అందచేయడమే కాకుండా, వివిధ రకాల కార్యకలాపాలు, చర్యలు, సమీకరణలతో కూడా వారు సంఘీభావం తెలియచేశారని బెచారా తెలిపారు. గాజాలో రైతు కుటుంబాలకు అంతర్జాతీయ విరాళాలు అందచేయడంలో కూడా ఈ మూవ్‌మెంట్ పాల్గొంటోంది.

కేజ్రీవాల్‌కు ఇడి సమన్లు



న్యూఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆప్ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సమన్లు జారీ చేసింది. నవంబరు 2న తమ ఎదుట హాజరు కావాలని పేర్కొంది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22 (ప్రస్తుతం రద్దైంది) రూపకల్పన, అమలులో పలు అవకతవకలకు పాల్పడినట్లు సిబిఐ ఆరోపించింది. ఈ ఆరోపణలపై నగదు అక్రమ చలామణి నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) నిబంధనల కింద కేజ్రీవాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఇడి తెలిపింది. దీనికి సంబంధించి కేజ్రీవాల్‌ను దర్యాప్తు సంస్థ ప్రశ్నించి, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేయనుంది. ఈ కేసుకు సంబంధించి సిబిఐ ఈ ఏడాది ఏప్రిల్ 16న సుమారు తొమ్మిది గంటలపాటు ప్రశ్నించి కేజ్రీవాల్ వాంగ్మూలాన్ని రికార్డు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సిబిఐ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని, 'డర్టీ పాలిటిక్స్' ఫలితమే ఈ ఆరోపణలని కేజ్రీవాల్ మీడియాతో అన్నారు. ఇదే కేసులో ఇప్పటికే ఆప్ నేతలు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్‌లు జైలులో ఉన్నారు.

ఎన్నికల బాండ్లతో రహస్య వ్యాపారాలు !

= సుప్రీం వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : అధికారంలో వున్నవారితో రహస్యంగా వ్యాపారం చేసేందుకు సంపన్నులు ఎలక్టోరల్ బాండ్లను ఉపయోగించుకునే అవకాశం వుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పాలక రాజకీయ పార్టీలకు అనుకూలంగా లేదా అజ్ఞాతంగా క్విడ్ ప్రో కో లోకి ప్రవేశించేందుకు గానూ రెగ్యులర్ బ్యాంకింగ్ మార్గం ద్వారా ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసేందుకు వీలుందని రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం పేర్కొంది. ధ్రువీకరించిన ఖాతాలు కలిగిన వ్యక్తులను ప్రభావవంతమైన సంస్థలు రహస్యంగా ఏర్పాటుచేసుకునే అవకాశాలు వున్నాయని తెలిపింది. "ఉదాహరణకు 'ఎ' అనే వ్యక్తి రూ.100 కోట్లు విలువ చేసే ఎన్నికల బాండ్లను కొనుగోలు చేశారు. 'బి' కోసం ఏర్పాటు చేయబడిన వ్యక్తే 'ఎ'. ఎందుకంటే 'ఎ' కి నిర్ధారించబడిన కెవైసి అకౌంట్ వుంది. రాజీకయ పార్టీకి విరాళమిచ్చేది 'బి'. కోటి రూపాయలు చొప్పున వంద కోట్లను కొనుగోలు చేసేందుకు 'బి'కి వందమంది వ్యక్తులు వుండవచ్చు కూడా." అని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ పేర్కొన్నారు. ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి ఆయన నేతృత్వం వహిస్తున్నారు. ఎన్నికల బాండ్ల పథకాన్ని సవాలు చేస్తూ మొదటి రోజు జరిగిన విచారణలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ప్రసంగిస్తూ, 'ఇటువంటి విషయాల్లో భారతీయుడి మనసు చాలా తెలివిగా వుండగలదు, అనేక రకాలుగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మేం నియంత్రిస్తాం.' అని అన్నారు. కెవైసి ఖాతాదారుల ద్వారా బాండ్లు కొనుగోలు చేయడంతో అసలు విరాళమిచ్చే వ్యక్తి వివరాలు అజ్ఞాతంగా వుంచబడుతున్నాయని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. ఆచరణాత్మక రాజకీయాల్లో ఆ విరాళమిచ్చే వ్యక్తి అనేక మార్గాల్లో తన విరాళం గురించి రాజకీయ పార్టీకి తెలియజేయవచ్చన్నారు. ఇక్కడ విరాళమిచ్చే వారు ఎవరో తెలియకుండా వుంటున్నది ప్రజలకే కానీ రాజకీయ పార్టీకి కాదని చంద్రచూడ్ అన్నారు.

ప్రతిపక్షాల దాతలకు ఉపయోగం

పాలక పార్టీ నుంచి వచ్చే పర్యవసానాలకు భయపడకుండా ప్రతిపక్షాలకు విరాళాలు ఇవ్వాలనుకునేవారికి ఈ అజ్ఞాతమనేది ఉపయోగపడుతుందని కోర్టు అభిప్రాయపడింది. 'మీరు దాత పేరు వెల్లడించినట్లైతే, మీరు ఒక రాజకీయ పార్టీకి విరాళమిచ్చారని ఇతర రాజకీయ పార్టీలు కూడా తెలుసుకుంటాయని భావించాల్సి వుంటుంది. ఒకవేళ అధికారంలో లేని పార్టీకి మీరు విరాళమిచ్చారనుకుందాం, ఆ దాతకు ఆ రాష్ట్రంలో వ్యాపారం వుందనుకుందాం, ఆ దాత పేరు అందరికీ తెలిసిపోతుంది. అక్కడ లాజిక్ వుంది. ఈ లాజిక్ చెల్లుబాటు అవుతుందా లేదా అన్నది మనం నిర్ణయించుకోవాల్సి వుంది." అని అన్నారు.

విరాళాల్లో 90శాతం పాలక పార్టీలకే

పిటిషనర్ల తరపున వాదనలు ప్రారంభించిన న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మాట్లాడుతూ, రాజకీయ పార్టీకి ఇచ్చే విరాళాల గురించి తెలుసుకోవడమనేది ప్రాథమిక హక్కని పేర్కొన్నారు. ఎన్నికల బాండ్లు చట్టబద్ధమైన ముడుపులని ఆయన వ్యాఖ్యానించారు. ఇవి ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తాయన్నారు. విరాళాల్లో 90శాతానికి పైగా పాలక పార్టీలకే వస్తున్నాయన్నారు. ఇప్పటికే జరిగిన లేదా జరగాల్సిన పనుల కోసం ఉద్దేశించబడినవని ఆయన వాదించారు.

పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారించాలి

= కేంద్ర మంత్రికి సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం వినతి



న్యూఢిల్లీ : పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కారించాలని సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. మంగళవారం నాడిక్కడ పోలవరం నిర్వాసితుల సమస్యలపై కేంద్ర గిరిజన మంత్రి అర్జున్ ముండాను సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం అందజేసింది. మెమోరాండంలో పేర్కొన్న అంశాలను మంత్రికి వివరించింది. మంత్రిని కలిసిన వారిలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, ఆర్.ఆరుణ్‌కుమార్, సీపీఐ(ఎం) అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి బి.కిరణ్, సీపీఐ(ఎం) ఏలూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు డి. రమేష్, ప్రదీప్‌కుమార్ ఉన్నారు.

అనంతరం ఏపీ భవన్ వద్ద నేతలు మీడియాతో మాట్లాడారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పట్ల కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని, డిసెంబర్‌లో స్వయంగా ముంపు ప్రాంతాల పర్యటనకు మంత్రి హామీ ఇచ్చారని అన్నారు. పోలవరంలో ఆదివాసీ చట్టాలు అమలులో లోపాలున్నాయని మంత్రి అంగీకారించారని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణమంటే కాంట్రాక్టర్లకు, ధనికులకు డబ్బులు ఇవ్వడంగా తయారైందని, నిర్వాసితుల హక్కులు చట్టాలన్నీ పోలవరం ప్రాజెక్టు విషయంలో పూర్తిగా తుంగలో తొక్కారని పేర్కొన్నారు. అందుకు మంత్రి డిసెంబర్‌లో మంత్రే స్వయంగా పోలవరం ముంపు ప్రాంతాలలో పర్యటిస్తానని, ప్రజలను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కలిసి చట్టాలను అమలు జరపడానికి కావాల్సిన అన్ని చర్యలను తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చినట్టు తెలిపారు. లక్ష కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వకుండానే గిరిజనులను నీటిలో ముంచి ప్రాజెక్టు నిర్మాణం సాగుతుందని పేర్కొన్నారు. గతేడాది వరదల అనుభవాన్ని దృష్టిలోఉంచుకుని తప్పుడు కాంటూరు లెక్కలు పున:పరిశీలించాలని కోరారు. అలాగే 2013 భూసేకరణ చట్టం, అటవీ హక్కుల చట్టం, 5వ షెడ్యూలులో ఉన్న గిరిజన హక్కులు అమలు కావడం లేదనే విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ఉపాధి హామీ పథకం అమలు చేయడం లేదని, 2017 కటాఫ్ డేట్ పెట్టడంవల్ల 18 ఏండ్లు నిండినటువంటివారికి నష్టపరిహారం కూడా ఇవ్వడం లేదని వివరించడంతో మంత్రి వెంటనే అధికారులను ఉపాధి హామీ, పోడు భూములపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి వీటిని పరిష్కారం చేయాలని ప్రతినిధి బృందం ముందే ఆదేశించారని తెలిపారు.

మణిపూర్‌లో తాజా హింసాకాండ

పోలీస్ అధికారి మృతి



ఇంఫాల్ : మణిపూర్‌లో హింసాకాండకు ముగింపు కనుచూపు మేర కనిపించడం లేదు. తాజాగా జరిగిన హింసాకాండలో ఒక పోలీసు అధికారి మృతి చెందారు. భారత్-మయన్మార్ సరిహద్దు పట్టణం మోరేలో ఒక పాఠశాల మైదానాన్ని శుభ్రపరిచే పనిని పర్యవేక్షిస్తూ ఉండగా.. సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్‌డిపిఒ) చింగ్తం ఆనంద్‌కుమార్‌పై కాల్పులు జరిపారు. దీంతో ఆనంద్ కుమార్ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతూ మరణించారు. రాష్ట్ర పోలీసులు, సరిహద్దు భద్రతా దళం సంయుక్తంగా హెలిప్యాడ్ నిర్మాణం కోసం పాఠశాల మైదానాన్ని శుభ్రం చేస్తుండగా ఈ దారుణం జరిగిందని అధికారులు చెప్పారు. మోరేలో భారీగా మోహరించిన భద్రతా సిబ్బందిని ఉపసంహ రించాలని కోరుతూ కొన్ని రోజుల నుంచి ఆందోళనలు జరుగుతున్నాయి. కాగా, ఈ ఘటనపై మణిపూర్ క్యాబినెట్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించింది. ఎస్‌డీపీఓపై కాల్పులు జరిపిన సాయుధులపై చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ తెలిపారు. అలాగే మృతి చెందిన పోలీసు అధికారి కుటుంబానికి రూ 50 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. నిందితుల్ని పట్టుకునేందుకు మోరే, పరిసర ప్రాంతాల్లో సంయుక్త ఆపరేషన్ ప్రారంభించాలని బలగాలను ఆదేశించింది. మోరేకు అదనపు బలగాలను తరలించాలని కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

పాలస్తీనియన్లపై మారణకాండను ఆపండి

= వెనిజులా నేత మదురో

కారకస్ : పాలస్తీనియన్లపై మారణకాండను ఆపాలని వెనిజులా డిమాండ్ చేసింది. అమాయకులైన ప్రజలపై ఇక బాంబు దాడులు జరగరాదని అధ్యక్షుడు నికొలస్ మదురో పేర్కొన్నారు. ఈ మారణ హోమానికి తక్షణమే స్వస్తి పలకాలని వెనిజులా ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారన్నారు. 'పాలస్తీనియన్లను తుదముట్టించాలని వారు భావిస్తున్నారు. యూదులపై అడాల్ఫ్ హిట్లర్ సాగించిన ప్రణాళికనే ఇక్కడ కూడా అమలు చేస్తున్నారు. దీన్ని మానవాళి ఖండిస్తోంది.' అని మదురో పేర్కొన్నారు. యావత్ ప్రపంచ ప్రజలు కూడా తమ వాణిని వినిపించాలని కోరుతున్నానని చెప్పారు.

ఇప్పటివరకు సాగిన ఊచకోతలో 8,300మంది మరణించగా, 21వేల మంది పాలస్తీనియన్లు గాయపడ్డారు. వెనిజులాతో సహా స్పెయిన్, అమెరికా, ఫ్రాన్స్, టర్కీ, కొలంబియా, జర్మనీ, ట్యునీషియా, పోర్చుగల్, అర్జెంటైనాల్లో అనేక ర్యాలీలు, ధర్నాలు, ఆందోళనలు జరుగుతున్నాయని చెప్పారు. పాలస్తీనా కోసం యావత్ ప్రపంచం నినదిస్తోందన్నారు. తక్షణమే కాల్పుల విరమణ జరిగి, ఊచకోతను ఆపాలని అంతర్జాతీయ సమాజం కోరుతోందన్నారు.

క్యాడర్ టీడీపీ వెంటే...

బాబుకు బెయిల్ రావడంతో హర్షాతిరేకాలు

= ఎన్టీఆర్ భవన్ వద్ద శ్రేణుల హడావిడి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి -హైదరాబాద్

టీడీపీ అధినేత చంద్రబాబుకు బెయిల్‌రావటంతో ఆ పార్టీ నేతలు, కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఎన్టీఆర్‌భవన్‌వద్ద శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. కాగా, ఎన్నికలలో పోటీచేయాలనుకున్న కొంత మంది నేతలు తప్ప ద్వితీయ శ్రేణి నాయకత్వమంతా టీడీపీలోనే ఉండి... బాబు ఆదేశాలమేరకు పనిచేయాలని భావిస్తున్నట్టు సమాచారం. అధ్యక్షుడిగా కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామాతో టీడీపీ అతలాకుతలం అవుతుందని అందరూ అనుకున్నారు. బీజేపీతో పొత్తుకు ఇప్పటికి ఆ పార్టీ శ్రేణులు ససేమిరా అనే పరిస్థితే ఉంది. జ్ఞానేశ్వర్ సైతం పార్టీ తెలంగాణ ఎన్నికలలో పోటీచేయాలని భావించారు. ఎక్కువమంది బీసీలకు అధికంగా సీట్లు ఇవ్వడం ద్వారా తెలుగుదేశం బీసీల పార్టీ అని నిరూపించాలని ఆశించారు. అయితే ఏపీ రాజకీయాల నేపథ్యంలో చంద్రబాబు స్కిల్ స్కామ్ కేసులో జైలుకి వెళ్లాల్సి వచ్చింది. ఆ నేపథ్యంలో ఆ పార్టీ రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. దీంతో తెలంగాణ ఎన్నికల బరి నుంచి టీడీపీ తప్పుకోవాల్సి వచ్చిందనే వ్యాఖ్యానాలు ఆ పార్టీ సీనియర్ నేతల నుంచి వినిపిస్తున్నాయి. పార్టీ అధ్యక్షుడిగా రాజీనామా చేసిన కాసాని జ్ఞానేశ్వర్‌తోపాటు.. కొంతమంది పార్టీని వీడటం వల్ల వచ్చే నష్టమేమీ లేదని నేతలు అంటున్నారు.

విద్వేషం వెళ్లగక్కిన కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌పై కేసు



తిరువనంతపురం : కేరళలో బాంబు దాడులకు పాల్పడిన వారికి హమాస్‌తో సన్నిహిత సంబంధాలున్నాయంటూ విద్వేష వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌పై కేసు నమోదైంది. సమాజంలోని భిన్న వర్గాల మధ్య మత విద్వేషాన్ని పెంపొందిస్తూ, సామరస్యతను విచ్ఛిన్నం చేస్తున్నందుకు ఈ కేసు నమోదు చేసినట్లు కేరళ సైబర్‌సెల్ పోలీసులు తెలిపారు. ఐపిసిలోని సెక్షన్ 153 (ఎ) (మతం, వర్ణం, నివాసం, పుట్టిన స్థలం ప్రాతిపదికన భిన్న గ్రూపుల మధ్య శతృత్వాన్ని పెంచి పోషించడం), కేరళ పోలీసు చట్టంలోని సెక్షన్ 120 (0)(ప్రజా వ్యవస్థ ఉల్లంఘన)కింద కేంద్ర మంత్రిపై అభియోగాలు మోపారు. తనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు ముఖ్యమంత్రి పినరయి విజయన్, రాహుల్ గాంధీ కుమ్మక్కయ్యారని కేంద్ర మంత్రి ఆరోపించారు. ఎల్‌డిఎఫ్, కాంగ్రెస్ అనుసరించే మైనారిటీ బుజ్జగింపు ధోరణే కేరళ రాష్ట్ర ఇబ్బందులకు కారణమంటూ మరోసారి విషం గక్కారు. కోచిలోని కలామస్సెరి మీటింగ్ హాల్‌లో ఇటీవల బాంబు దాడి జరగ్గా, తానే బాంబు పెట్టినట్టు జెహోవా విట్నెసెస్ అనుచరుడు డొమినిక్ మార్టిన్ అంగీకరించారు. ఈ ఘటనను ముస్లిములకు ఆపాదిస్తూ, ఇజ్రాయిల్‌పై హమస్ దాడితో ఈ బాంబు పేలుడును సమానం చేస్తూ కేంద్ర మంత్రి ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టిన సంగతి తెలిసిందే.

అనిల్ ఆంటోనిపై మరో కేసు

మరో ఘటనలో వివిధ వర్గాల మధ్య మత విద్వేషాన్ని రగులుస్తున్నారంటూ కాంగ్రెస్ నేత ఎకె ఆంటోనీ కుమారుడు, బిజెపి నేత అనిల్ ఆంటోనీపై కేసు నమోదైంది. కాసరగోడ్ సైబర్ పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. పాసింజర్ బస్సును దిగ్బంధించిన కొంతమంది విద్యార్థుల చిత్రాలను మత విద్వేష ప్రచారానికి అనిల్ ఉపయోగించారు. హిజాబ్ ధరించకుండా ఉత్తర కేరళలో ఏ మహిళ కూడా ప్రయాణించడానికి అనుమతించలేదంటూ ఆ విజువల్స్‌కు శీర్షికను జతపరిచారు.

బిజినెస్

పెరిగిన విత్త లోటు

= ప్రథమార్థంలో రూ.7.02 లక్షల కోట్లకు చేరిక

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థం (హెచ్1)లో కేంద్ర ప్రభుత్వ విత్త లోటు 7.02 లక్షల కోట్లకు చేరింది. దీంతో మొత్తం ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యంలో 39.3 శాతానికి చేరినట్లయ్యింది. గతేడాది ఇదే కాలంలో 37.3 శాతంతో పోల్చితే స్వల్పంగా లోటు పెరిగింది. ప్రభుత్వానికి వచ్చే రెవెన్యూ.. చేసే వ్యయాల మధ్య అంతరమే విత్త లోటు. కాగా.. 2023 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ ముగింపు నాటికి ఇది రూ.7.02 లక్షల కోట్లుగా నమోదయ్యిందని కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ (సీజీఏ) గణంకాల్లో వెల్లడించింది. ఆర్థిక సంవత్సరం 2023-24 జీడిపిలో 6.4 శాతంతో రూ.17.87 లక్షల కోట్ల విత్త లోటు చోటు చేసుకోవచ్చని కేంద్రం బడ్జెట్‌లో అంచనా వేసింది. ఇంతక్రితం ఏడాదిలోనూ 6.4 శాతంగా చోటు చేసుకుంది. సెప్టెంబర్ ముగింపు నాటికి పన్ను రెవెన్యూ ప్రస్తుత వార్షిక టార్గెట్‌లో రూ.11.60 లక్షల కోట్లు లేదా 49.8 శాతాన్ని చేరింది. గతేడాది ఇదే సమయంలో బడ్జెట్ అంచనాల్లో 52 శాతాన్ని చేరింది. బడ్జెట్ అంచనాలతో పోల్చితే క్రితం ప్రథమార్థంలో కేంద్రం మొత్తం వ్యయం 21.19 లక్షల కోట్లు లేదా 47.1 శాతంగా నమోదయ్యింది.

రాణించిన గెయిల్ ఇండియా

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని గెయిల్ ఇండియా ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 56 శాతం వృద్ధితో రూ.2,404.89 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,537.07 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.38,490.89 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. క్రితం క్యూ1లో 17 శాతం తగ్గి రూ.31,822.6 కోట్లుగా చోటు చేసుకుంది. మంగళవారం బిఎస్ఇలో గెయిల్ ఇండియా షేర్లు 1.30 శాతం పెరిగి రూ.119.95 వద్ద ముగిసింది. ప్రస్తుత ఏడాది ప్రారంభం నుంచి ఈ సూచీ 25 శాతం పెరిగింది.

గోద్రేజ్ అగ్రోవిట్ నుంచి రషీన్‌బన్

= మిర్చి తెగుళ్ల క్రిమిసంహారిణి ఆవిష్కరణ

హైదరాబాద్ : బహుళ వ్యవసాయ వ్యాపారాలను కలిగిన గోద్రేజ్ అగ్రోవిట్ కొత్తగా మిర్చి పంటలో తెగుళ్లను అరికట్టేందుకు 'రషీన్‌బాన్'ను విడుదల చేసింది. ఈ క్రిమిసంహారిణిని జపాన్‌కు చెందిన నిస్సాన్ కెమికల్ కార్పొరేషన్‌తో కలిసి భారత్‌లో అందుబాటులోకి తెచ్చినట్టు తెలిపింది. ఒక్క ఎకరాకు 400 మిల్లీలీటర్లు సరిపోతుందని.. దీని ధరను రూ.2900గా నిర్ణయించామని జీఎవిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బల్రామ్ సింగ్ యాదవ్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో రషీన్‌బన్‌ను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. "నిస్సన్ అభివృద్ధి చేసిన ఈ మందు మిరప పుష్పించే దశలో పంటను రక్షించడానికి ఉపయోగపడుతుంది. ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే మొత్తం మిరపలో భారత్ రూ.10,400 కోట్లతో 36 శాతం వాటా కలిగి ఉంది. భారతీయ మిరప సాగుదారులు తెగుళ్ళ, వ్యాధుల సవాలును ఎదుర్కొంటున్నారు. మిర్చి పంటలో దాదాపు 80 శాతం తెగుళ్ల (త్రిప్స్, లెప్స్, హాప్పర్స్, పురుగులు) కారణంగా ప్రారంభ దశలోనే దెబ్బతింటుంది," అని తెలిపారు. "మిరపలో 51 రకాల తెగుళ్లు ఉన్నాయి, రైతులు 45 రకాల పురుగు మందులను ఉపయోగించవలసి వస్తుంది. కొత్త ఉత్పత్తి, రాషిన్‌బాన్, పుష్పించే దశలో మిరపలోని అనేక రకాల తెగుళ్లను ఒకే దెబ్బలో త్వరగా పరిష్కరిస్తుంది. ఇప్పటికే ఉన్న ఉత్పత్తులైన హనాబీ, గ్రేసియాతో పాటు పోర్ట్‌ఫోలియోలో రషీన్‌బాన్‌ను చేర్చడం వల్ల మిరప పంట దిగుబడి పెరగడానికి దోహదం చేయనుంది.' అని బల్రామ్ పేర్కొన్నారు.

స్పందన స్ఫూర్తి లాభాల్లో 127% వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో స్పందన స్ఫూర్తి ఫైనాన్సియల్ నికర లాభాలు 127 శాతం పెరిగి రూ.125 కోట్లకు చేరాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.55 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఈ ఎన్‌బిఎఫ్‌సి-ఎంఎఫ్ఐ గడిచిన క్యూ2లో వ్యాపార విస్తరణ, అధిక రాబడి, బ్యాలెన్స్ షీట్ల క్లియరెన్స్ మెరుగైన ఆర్థిక ఫలితాలకు దోహదం చేసిందని ఆసంస్థ తెలిపింది. ఏడాదిలో 292 కొత్త శాఖలను ఏర్పాటు చేయడంతో మొత్తం శాఖలు 1.407 శాఖలకు చేరాయని.. వచ్చే మూడు నెలల్లో మరో 110 శాఖలను తెరువనున్నట్లు వెల్లడించింది.